THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

ఏజంట్లు కావలెను

ఈ కింది స్థలాలలో గోలకొండ పత్రికను వారి స్వంత బాధ్యతలపై విక్రయించుటకు ఏజంట్లు కావలయును.

1. సుల్తానాబాద్ 3. బోథ్ 5. సూర్యాపేట
2. ఆదిలాబాద్ 4. ఇచ్చోడ 6. నంద్యాపూర్

సర్క్యులేషన్ మేనేజరు

కావలెను

ఉన్నత పాఠశాల తరగతులకు గణితము, ఇంగ్లీషు బోధనకు ఇద్దరు శిక్షణపొందిన పట్టభద్రులు, మరియు 4 గురు సీనియర్ గ్రేడ్ శిక్షణపొందిన ఉపాధ్యాయులు కావలెను. వెంటనే కార్యదర్శి వెంకటాపు మెమోరియల్ ఉన్నత పాఠశాల, లాల్‌దర్వాజ, హైద్రాబాద్—2 కు 30-5-65 లోపు దరఖాస్తులు పంపవలెను.

102180

సంపుటి 18 సంచిక 134 • హైద్రాబాద్ 1965 మే 22 శనివారం 6 పేజీలు 7 పైసలు స్థాపితం: 1926 రి. నెం H 92

4 వ ప్రణాళికలో దేశవ్యాప్తంగా టెలివిజన్ సౌకర్యం

బక్షీ అనుయాయుడు అబ్దుల్ రహ్మాన్ అరెస్టు

శ్రీనగర్, మే 21

బక్షీ గులాం అహ్మద్ అనుయాయుడైన యం. ఎల్. ఎ శ్రీ అబ్దుల్ రహ్మాను భట్‌ను నిన్న కాశ్మీరు పోలీసులు అరెస్టుచేశారు.

గత సెప్టెంబరు మాసములో బక్షీతోపాటు భటును పోలీసులు అరెస్టుచేశారు. కాని అతను ఇంతవంకు పెరోల్‌పై వుంటూ తప్పించుకుంటూ వచ్చాడు. ఇప్పుడు పోలీసులు ఆయనను స్వాధీనములోకి తీసుకొన్నారు.

భారత జాతీయ కాంగ్రెసును జమ్మూ—కాశ్మీరుకు విస్తరించినపుడు నేషనల్ కాన్ఫరెన్సులోనే వుండిపోయిన కాసనసభ్యులలో శ్రీ భట్ ఒకరు.

దబీర్‌పూరాలో గుండాల దాడి

పోలీసులచే ముగ్గురి అరెస్టు

హైద్రాబాద్, మే 21

ఈనెల 11 వ తేదీన గౌరీశంకర్ అజీత్‌సింగ్ అను విద్యార్థులను సుకన్య అను యువతిని దబీర్‌పూరా ప్రాంతములో ముగ్గురు దుండగులు అడ్డగించి కత్తితోపొడిచిగాయపరచారని పోలీస్ సర్కిల్ ఇనస్పెక్టర్, సబ్ ఇనస్పెక్టర్‌లువచ్చి గుండాలను అరెస్టు చేశారని తెలుస్తున్నది. గాయపడినవారిలో గౌరీశంకర్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారు.

టెలివిజన్ సౌకర్యం

న్యూఢిల్లీ, మే 21

నాల్గవ ప్రణాళికలో దేశవ్యాప్తంగా టెలివిజన్‌ను ప్రవేశపెట్టేందుకు నిర్దేశించినమాస్టర్ ప్లాన్ ఉద్దేశ్యాలను వివరాలను కేంద్రప్రభుత్వం అత్యంతఉన్నత స్థాయిలో నేడు పరిశీలించింది.

ఢిల్లీలోని టెలివిజన్ ప్రసార ప్రాంతాన్ని త్వరలో 80కిలోమీటర్ల పరిధికి మార్చుటకు గూడా కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. ఢిల్లీకి ఒక టెలివిజన్ స్టూడియోను కానుకగా పశ్చిమజర్మనీ ప్రభుత్వం ఇవ్వనున్నది. భారత ప్రభుత్వము ఈ కానుకను అంగీకరించుటకు తన సమ్మతిని తెలిపింది.

టెలివిజన్ మాస్టర్ ప్లానులో ప్రతి రాష్ట్రానికీ ప్రతి ప్రాంతానికి అక్కడి భాషలో టెలివిజన్ కార్యక్రమాల ప్రసారపు ఏర్పాట్లు ఉంటాయి. జాతీయ కార్యక్రమాల టెలివిజన్ అన్ని కేంద్రాలు రిలేచేసి ఏర్పాట్లుంటాయి. ఢిల్లీ, బొంబాయి, కలకత్తా మద్రాస్ వీలుంటే కాన్పూర్‌కు అదనముగాఒక టెలివిజన్ చానల్ ఉంటుంది.

జాతీయ టెలివిజన్ పథకానికై రు. 80 నుండి రు. 100 కోట్లఖర్చు అగాలదని అంచనా. దీనివెంబడి టెలివిజన్ సాంకేతిక నిపుణులు ప్రతిస్టేషన్ కయి బ్యాండ్స్ చానల్స్ విద్యుచ్ఛక్తి సరఫరా విషయము ఆలోచించాల్సి ఉంటుంది. టెలివిజన్ వెంట పోస్టుటెలిగ్రాఫ్ సంబంధాలు టెలివిజన్ సామగ్రి రిసీవర్లకు సంబంధించిన పరిశ్రమల అభివృద్ధికి పథకాల వేయాల్సిఉన్నది.

16 సభ్యులచే "న్యాయ రక్షణ కమిటి"

జమ్మూ-కాశ్మీర్ రాజకీయ కార్యకర్తల సహాయార్థం

శ్రీనగర్, మే 21

జమ్మూ-కాశ్మీరు రాష్ట్రంలో వివిధ కేసులలో అరెస్టు చేయబడిన రాజకీయ కార్యకర్తలకు న్యాయ సంబంధమైన సహాయం అందజేయడానికి 16సభ్యుల కమిటిని న్యాయ రక్షణ కమిటి అనే పేరుతో పవిత్ర అవశేషం కార్యాచరణ కమిటి వారు నియమించారు.

న్యాయరక్షణ కమిటిలో బారాముల్లాకు చెందిన ప్లెబిసైటు ఫ్రంటు సభ్యుడు షేక్ అబ్దుల్లా అనుచరుడయిన న్యాయవాది శ్రీ ముబారాషా, ప్లెబిసైటు ఫ్రంటు సభ్యుడు శ్రీ రఘునాథ్ వైష్ణవి వున్నారు.

పాక్‌ను ఎదుర్కొడానికి తాము సహకరిస్తామని

అహ్మదీయ సంఘంవారిచే ప్రధానికి లేఖ

న్యూఢిల్లీ, మే 21

కచ్‌లోపాకిస్తాన్ చేసిన దురాక్రమణను ఖండిస్తూ, పాక్ సైనికదళాలను వెనక్కు నెట్టివేయడానికి తమ జాతివారు సంపూర్ణ సహకారాన్ని అందించడానికి సర్వసిద్ధంగా వున్నారని నిన్న భారత ప్రధానికి లేఖద్వారా అహ్మదీయ ఖదీయకులంవారి సంఘం ప్రధాన కార్యదర్శి తెలిపారు.

ఈలేఖ ప్రతులను దేశంలోని తమ సంఘ శాఖలకు పంపిస్తూ తమకులంలోని ప్రతి సభ్యుడు శత్రువుని ఎదుర్కొడానికి సర్వవేళలా సిద్ధంగావుండవలసిందని కార్యదర్శి విజ్ఞప్తిచేశారు.

పశ్చిమపాకిస్తాన్ లీగ్ అధ్యక్షుని రాజీనామా

రావల్పిండి, మే 21

పశ్చిమపాకిస్తాన్ అర్థికమంత్రి, ముస్లింలీగ్ అధ్యక్షుపదవికిరాజీనామా ఇచ్చినట్లు నిన్నరాత్రి ప్రకటించారు. టరిఅతనిబాధ్యతలు అత్యధికంగావుండవల్ల అతని రాజీనామాను అంగీకరిస్తున్నట్లు లీగ్ కార్యదర్శి భుట్టో అన్నారు. ఎన్నికలు జరిగేలోగా మాలిక్ మహమ్మద్ అన్వార్ అధ్యక్షులుగా వ్యవహరిస్తారు.

మరోసారి ఎవరెస్టు శిఖరారోహణ

నేడు జరుగవచ్చు

న్యూఢిల్లీ, మే 21

ఎవరెస్టుశిఖరాన్ని ఎక్కినభారతీయ పర్వతారోహకబృందం రేపు రెండవ మారు తిరిగి ఎవరెస్టుశిఖరాన్ని ఎక్కగలరని తెలుస్తున్నది. ఎవరెస్టుశిఖరం ఎత్తు 29028 అడుగులు.

నిన్న ఈ బృందంలో ఇద్దరు ఎవరెస్టుశిఖరాన్ని ఎక్కారు. రేపు తుది మారుగా ఎక్కేముందు తుదిశిబిరాన్ని ఏర్పాటుచేస్తారు, ఈ తుదిశిబిరం. పూర్వం ఎవరెస్టుశిఖరాన్ని ఎక్కిన వారు శిబిరాన్ని ఏర్పరచుకున్న స్థలంలోనే ఉండగలరు.

నిన్న ఇచ్చటి వాతావరణంసంతృప్తికరంగా లేకుండెను.

ఎవరెస్టుశిఖరంపై 2600 అడుగుల ఎత్తుకు చేరక ఇద్దరు రేపు ఈ శిఖరాన్ని అధిరోహించగలరు.

రాజస్థాన్‌లో సరిహద్దు హోంగార్డు దళాలు

జైపూర్, మే 21

ఒకవెయ్యిమంది సరిహద్దు హోంగార్డులతోదళాలను ఏర్పాటుచేయాలని రాజస్థానీప్రభుత్వం నిర్ణయించింది.

ఇదివరకే ట్రెయినింగ్‌పొందిన 12 వేలమంది హోంగార్డులుకాక ఈ పైదళాలు ఏర్పడతాయి.

మాజీసైనికులకు, పోలీసువారికి ఈ దళాల్లో చేటటానికి ప్రాధాన్యము ఇవ్వబడుతుంది.

ముజఫరాబాద్ సంఘటనలపై పాక్ దుష్ప్రచారం

భారత ప్రభుత్వ ప్రతినిధి ఖండన

న్యూఢిల్లీ, మే 21

ముజఫరాబాద్, రావలకోట ప్రాంతాలలో మే 18వ తేదీన భారత సైన్యాలుపాకిస్తాన్ స్థావరాలపై దాడి చేసినప్పుడు వందమంది భారత సైనికులు మరణించారని రావల్పిండిలోని పాకిస్తాన్ అధికార ప్రతినిధి మే 19న చేసిన ప్రకటన కేవలం కల్పిత కథ అని రక్షణశాఖ ప్రతినిధి ఒకరు నేడు ఖండించారు.

ఆజాద్ కాశ్మీరు సైన్యాలు ముజాహిదేలు జయప్రదంగా ఈ దాడులను తిప్పికొట్టినట్లు కూడా పాకిస్తాన్ ప్రతినిధి అన్నారు.

అసలు ఇలాంటి సంఘటనే జరుగలేదని రక్షణశాఖ చేసిన సమగ్ర దర్యాప్తులో తేలిందని రక్షణశాఖ ప్రతినిధి అన్నారు.

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ముజఫరాబాద్, రావల్‌కోట ప్రాంతాలలో కొంత కాలంనుంచి ఆహార కొరత ఏర్పడి స్థానిక ప్రజలు ఫిర్యాదులపై ఫిర్యాదులు చేస్తున్నారు. పాకిస్తాన్ ప్రభుత్వం ఈ ఆహార కొరతకు భారత సైన్యం కారణమని ఆరోపిస్తూ ప్రచారము చేస్తున్నట్లు ఢిల్లీకి అందిన విశ్వసనీయ వార్తల ద్వారా తెలుస్తున్నది. కొన్ని ఆంతరంగిక చిక్కులవల్ల స్థానిక ప్రజలకుతిండిపెట్టలేక భారతసైన్యాలు యుద్ధవిరమణ శ్రేణిపై ఎడతెగకుండా కాల్పులు జరుపుతున్నందున ఆహార సప్లయిలు అందటములేదని పాకిస్తాన్ ప్రచారం చేస్తున్నదని భారత ప్రతినిధి అన్నారు.

పాకిస్తాన్ పత్రికల్లో కాటికాయంత శీర్షికలతో ప్రచురించిన వార్తలన్నీ కేవలం అబద్ధాలని ఆయన అన్నారు.

భారతదేశం-కెన్యా విమాన సర్వీసులు

బొంబాయి, మే 21

కెన్యా ప్రభుత్వంతో సంప్రదింపులకు భారతదేశంనుంచి వెళ్ళిన ప్రతినిధివర్గం నాయకులు శ్రీనిత్యానంద కనుంగో నిన్న ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఎయిర్-ఇండియా విమాన సర్వీసులు నైరోబీవరకేగాక దార్-ఇ-సేలామ్, ఎంటెబీవరకూ ప్రయాణంచేస్తాయని ప్రకటించారు. అలాగే ఆఫ్రికన్ విమాన సర్వీసులు కూడా భారతదేశాన్ని దాటివెళ్లటానికి కూడా అనుమతించబడతాయని చెప్పారు.

కెన్యా, ఉగండా, టాంజానియా దేశాలు మూడూకలిపి ఒక విమాన సర్వీసు నడుపుతున్నాయని చెప్పారు.

ఉక్కు, గనులమంత్రిత్వశాఖలో ఫిర్యాదుల విభాగం యేర్పాటు

న్యూఢిల్లీ, మే 21

ఉక్కు, గనుల మంత్రిత్వశాఖవారు, ప్రజలవద్దనుంచి వచ్చే ఫిర్యాదులుస్వీకరించి సకాలంలో తగు చర్యలు తీసుకుంటూ ఉండటానికి ప్రత్యేకంగా ఒక విభాగము యేర్పాటు చేశారు.

ఈ విభాగం ఆ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎన్. డి. గుప్త ఆధ్వర్యం కింద పనిచేస్తుంది. ఇనుము, ఉక్కు విభాగంలోనూ, గనులు, లోహాల విభాగంలోనూ అనితి విషయాలు దర్యాప్తుచేసే ప్రధానాధికారులు, ఒకరి తర్వాత ఒకరు రోజుకు రెండుగంటల చొప్పున యీ విభాగంలో పనిచేస్తారు.

పశ్చిమ బెంగాల్ సరిహద్దు పరిస్థితి:

భారీ ఎత్తున పాక్ సైన్యాల కేంద్రీకరణ

కలకత్తా, మే 21

ఇటీవల కొన్ని రోజులనుంచి పశ్చిమ బెంగాలు సరిహద్దులో పాకిస్తాన్ సైన్యాల పంచలనం తీవ్రమైందనీ, రాజషాహీ, తూర్పుదినాజ్‌పూర్, రంగ్పూర్ ప్రాంతాలలో భారీగా సైన్యాల కేంద్రీకరణ జరుగుతున్నదనీ అధికార ప్రతినిధి అన్నారు.

గత వారము యీ కేంద్రీకరణపట్ల ఇండియా అధిక్షేపణ తెలిపింది.

సైన్యాలను ఉపసంహరించడానికి బదులు వాటిని ఇంకా ఎక్కువగా కేంద్రీకరిస్తున్నారని అధికార ప్రతినిధి అన్నారు.

అస్సాం సరిహద్దుల్లో కాల్పులు

లాతిటిల్లా - దుమ బారి రంగంలో గత మూడు వారాలలోను పాకిస్తాన్ సైన్యాలు 38వేల గుండ్లు కాల్చారు. పాకిస్తాన్ సైనికులలో 17 మంది మరణించారని అస్సాం ప్రభుత్వ ప్రతినిధి అన్నారు. ఇదేకాలములో 21 మంది పాకిస్తానీలు గాయపడ్డారు.

నిన్న ఒక్క రోజులోనే పాకిస్తానీలు 200 గుండ్లు కాల్చారు. భారత సరిహద్దు సైన్యాలు అప్రమత్తతతో సరిహద్దులను రక్షిస్తున్నాయని ఆయన అన్నారు.

భారత గగన మండల అతిక్రమణ

పాకిస్తాన్ విమానము ధర్మశాల కరీంషాపీరు వద్ద మే 10న భారత గగన మండలాన్ని అతిక్రమించినందుకు ఇండియా ప్రభుత్వము పాకిస్తాన్‌కు అధిక్షేపణ తెలిపింది.

పాకిస్తాన్ కవ్వింపు చర్యలను నిలిపి వేయాలని మే 16న పంపిన ఈ అధిక్షేపణలో తెలిపారు.

భారత స్థావరాలపై దాడి

యుద్ధ విరమణ శ్రేణికి సమీపంలో వున్న కార్గిల్ ప్రాంతంలోని భారత స్థావరంపై దాడి చేయడానికి పాకిస్తానీలు ప్రయత్నించగా భారత సైన్యాలు వారిని వెనక్కు తిప్పికొట్టాయి. ఈ సంఘటనలు మే 18,19 తేదీలలో జరిగాయని నేడు ఢిల్లీకిచేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

బాలాకోట్ తరువాత కార్గిల్ రంగంలో పాకిస్తానీలు కొత్తరంగాన్ని ప్రారంభించారు. మే 16-17 అర్ధరాత్రి మొదటి దాడిచేశారు. తరువాత రెండు రోజులు కూడా పాకిస్తానీలు కాల్పులు చేస్తూనే వున్నారు.

మే 17న పాకిస్తాన్ సైన్యాలు యీ ప్రాంతంలోని రెండు స్థావరాలపై నాలుగు గంటలు గుండ్లు వేల్చాయి.

మే 16 సాయంకాలం యిదే రంగములోని నాలుగు భారతస్థావరాలపై తిరిగి కాల్పులు జరిపారు. యుద్ధ విరమణ శ్రేణిలో యింకా అనేక స్వల్ప సంఘటనలు జరిగాయి. సమితి పరిశీలకులకు అధిక్షేపణ తెలిపారు.

లండన్ ప్రెస్ సంఘం సంతాపం

విమాన ప్రమాదంలో పాక్ జర్నలిస్టుల మృతిపట్ల

లండన్, మే 21

కైరోవద్ద నిన్నటి విమాన ప్రమాదములో అనేకమంది పాకిస్తాన్ ప్రముఖ జర్నలిస్టులు మృతి చెందడం తమకు విస్మయాన్ని కలుగజేసినదని కామన్ వెల్త్ ప్రెస్ యూనియన్ నేడు ఒక తీర్మానము చేసింది. చనిపోయిన వారిలో దాదాపు అందరూ యూనియన్ వారే.

సమీపబంధువులైనవారి కుటుంబాలకు, ఈసంఘ అధ్యక్షులు సానుభూతి సందేశాలు పంపించారు.

గ్రామాలలోని వైద్యులకు సబ్సిడీలు

రాష్ట్ర సంఘం విజ్ఞప్తి

కాకినాడ, మే 21

గ్రామాలలోని మెడికల్ ప్రాక్టీషనర్లకు నెలకు 120 రూపాయిల సబ్సిడీ, మెట్రన్నటి అసిస్టెంట్లకు 70 రూపాయిలు, 8వైద్య స్కేల్సును వెంటనేఅమలుచేయాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వైద్యసంఘం సాధారణ సమావేశంలో కోరుతూ తీర్మానించారు. గత ఆదివారం ఈసభ జరిగింది.

అర్హతుడుగా ఎన్నికైన డాక్టర్ సూర్యారావును ప్రభుత్వానికి యీ విషయాన్ని నివేదించేందుకు అనుమతి యిచ్చారు.

ఆదోని ప్రత్యేకజిల్లా ఏర్పాటు ఆవశ్యకత

కర్నూలు, మే 21

ఆదోని; ఆలూరు; గుత్తి; రాయదుర్గం; ఎమ్మిగనూరు; గుంతకల్లు తాలూకాలనుకలిపి ప్రత్యేకంగా ఆదోనిజిల్లాగాను: తుంగభద్రజిల్లాఅని ప్రత్యేకంగాపెట్టి పరిపాలన సక్రమంగా జరుగుటకు వీలుగా వుంటుందని జిల్లా పంచాయతీమండలి మాజీఅధ్యక్షుడు శ్రీ డి. హనుమారెడ్డి తెల్పారు. అంతగాకుండా సాంఘికంగా రాజకీయంగా అభివృద్ధిజెందుటకుగాను, వెనుకబడిన రాయలసీమజిల్లాలు అభివృద్ధి జెందగలవు.

జపాను సహకారంతో సహకార వ్యవసాయం

బొంబాయి, మే 21

ఇక్కడికి 70 మైళ్ళ దూరములోని ఖోపోలివద్ద 10 ఎకరాలలో ఇండియా జపానులు కలిసి సహకార సేద్యము ప్రారంభించాయి. వ్యవసాయ మంత్రి శ్రీసావంత్ దీనికిప్రారంభోత్సవంచేశారు

దేశములో ప్రారంభించ దలచిన సహకార క్షేత్రాలలో ఇదొకటి. మిగిలిన వాటిని ఆంధ్ర, మైసూరు, కేరళలో ప్రారంభిస్తారు. పశ్చిమ బెంగాలు, గుజరాత్, బిహారు, ఒరిస్సాలలో నిరుడు ఇలాంటి సహకార క్షేత్రాలను ప్రారంభించారు.

ప్రతి క్షేత్రానికి జపాను 5 లక్షల రూపాయల యంత్రాలను విరాళంగా ఇవ్వడానికి అంగీకరించింది. జపాను వ్యవసాయ నిపుణుల సేవకేకాక, ఈ క్షేత్రాలకు అవసరమైన భారత సిబ్బందికి 8 మంది శిక్షణ ఇస్తారు.

వియత్నాంపై దాడులు నిలుపుదలచేయాలన్నందుకు అమెరికాకి నుక

శ్రీశాస్త్రి కొసిగిన్ ప్రకటనపై అనధికారవ్యాఖ్యలు

న్యూయార్కు, మే 21

శాస్త్రి-కొసిగిన్ సమష్టి ప్రకటనపట్ల అమెరికా అధికారులు తమ అసంతృప్తిని నెల్లడించారు. సోవియట్-భారత స్నేహాభివృద్ధి గురించికూడా వారు సంతోషంగా ఉన్నట్లు కనపడటములేదు

ముఖ్యముగా దక్షిణ వియత్నాములో అమెరికాబాంబులు నిలిపివేయాలనే అంశంగురించి అమెరికా చాలాకలవరపాటును ప్రదర్శిస్తున్నది అమెరికా ఇటీవల విమానదాడులను కొద్దిరోజులపాటు నిలుపుదలచేసినా హానోయ్ దానికి వారు జవాబుచెప్పని విషయాన్ని ప్రస్తావించకుండా అమెరికా దాడులు నిలిపివేయాలని మాత్రమే కోరటంపట్ల వారు ఆశ్చర్యకర విషయంగా పరిగణిస్తున్నారు.

ఈ అభిప్రాయాలన్నీ అమెరికావారు జనాంతికంగానే చెప్పుతున్నారుగాని, అధికారయుతంగా ప్రకటించటానికి వారు ఇచ్ఛగించటంలేదు. ఈ సమష్టి ప్రకటనలో సంతకం పెట్టిన ఒక దేశం స్నేహసంబంధాలుగల దేశం కాబట్టి అలా బహిరంగంగా చెప్పదలచుకోలేదని అంటున్నారు.

అయితే శ్రీ శాస్త్రి మాస్కోకు పయనమై వెళ్ళేముందే బిటిష్‌వర్గాలు కచ్చితానే హానంగురించి సంప్రదింపులు ప్రారంభించినందువల్ల ఈ విషయము గురించి సోవియట్‌తో ఎట్టి ముఖ్యమైన చర్చలు చేయటముగాని ఆ సందర్భంలో సైనిక సహాయాన్ని కోరటంగాని జరగనందుకు 'సంతృప్తిని' ప్రకటిస్తున్నారు.

పాకిస్తాన్ ఎటువంటి హామీలుఇవ్వకుండా కాల్పుల విరమణచేసేటట్లుచేసి, ఆ విధంగా భారతదేశానికి సహాయము చేసిన బిటిష్ చర్చవల్ల శాస్త్రి పాకిస్తాన్ దురాక్రమణగురించి, అందులోనూ అమెరికన్ ఆయుధాలతో దురాక్రమణగురించి, రష్యాతో చర్చించలేదని వారి అభిప్రాయం,

+....

ప్రపంచ ఆరోగ్యసంస్థ నుంచి దక్షిణాఫ్రికావెలి

నియమావళి సవరిస్తూ తీర్మానం

జెనీవా, మే 21

జాతి వివక్షతను పాటించే సభ్య రాజ్యాలను సస్పెండు చేయటానికి గాని బహిష్కరించటానికిగాని, అధికారమిచ్చే నియమావళి సవరణను ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆమోదించింది. 19వోట్లు అనుకూలముగా 2వోట్లు వ్యతిరేకంగా వచ్చాయి.

దక్షిణాఫ్రికా పేరు ఎత్తకపోయినా, ఈసవరణ ఆ దేశాన్నుద్దేశించి చేసినదే అని స్పష్టం చేశారు. 10మంది సభకు హాజరుకాలేదు.

కాంటోడొమింగో, మే 21

భారతీయ కాలమానం ప్రకారం రాత్రి 10-30 గంటలకు డొమినికన్‌లో కాల్పుల విరమణ అమలులోనికి వచ్చినది.

బస్సుప్రమాదంలో 8 మంది మరణం

పారంగాబాద్, మే 21

నిన్నసాయంకాలం ఇక్కడికి 40 మైళ్ళదూరంలోవున్న ఖాండ్లగ్రామం వద్ద ఒక వంతెననుండి రోడ్డురవాణా బస్సు నదిలోపడి 8 మంది మరణించారు.

అప్పటికప్పుడే ఐదుగురు మరణించారు. ఆస్పత్రికిపోతూ ముగ్గురు మరణించారు. మరణించిన వారిలో ఒక స్త్రీ ఒక పసిపిల్లవున్నారు

మిలియర్ గ్రామంనుంచి వైజపూర్ గ్రామానికి యీబస్సు వెళుతున్నది. అందులో 60 మంది ప్రయాణీకులున్నారు.

35 మందికి గాయాలైనవి, 10 మందికి తీవ్రంగా గాయాలైనవి.

భారతీయులు ఎక్కడఉన్నా స్థానికులతో కలిసిపోవాలి

కువైట్‌లోఉన్న మన దేశస్తులకు ఉప రాష్ట్రపతి జాకిర్‌హుస్సేన్ హితవు

కువైట్, మే 21

భారతీయులంతా క్రమంతప్పని పనిచేసి, వారు నివసిస్తున్న దేశాభివృద్ధికి తోడ్పడాలని భారత ఉపరాష్ట్రపతి జాకిర్‌హుస్సేన్ భారతీయులకు విజ్ఞప్తి చేశారు.

కువైట్ ప్రజలు తమ దేశాభివృద్ధికి ఎంతోకృషి చేస్తున్నారని, ఆ కృషిలో భారతదేశం కూడా తోడ్పడగలుగుతున్నందుకు ఎంతో సంతోషిస్తుందని అన్నారు.

ఇక్కడ నివసించే భారతీయులు భారత రాయబారులని అంటూ, వారు స్థానిక ప్రజలతోపాటు సోదరులుగా పనిచేస్తూ వారి హృదయాల్లో స్థానాన్ని పొందాలని విజ్ఞప్తి చేశారు.

స్థానిక భారతీయులు యిచ్చిన విందులో ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

ఉభయ దేశాలమధ్య స్నేహసంబంధాల గురించి కువైట్ విదేశాంగ మంత్రి ప్రసంగించారు. పాలస్టయిన్‌లో అరబ్బు సమస్యపై భారతదేశవైఖరిని తమ ప్రజలు ఎంతో సంతోషంతో గుర్తుంచుకొంటారని అన్నారు.

రష్యా పర్యటన గురించి క్యాబినెట్‌కు శ్రీ శాస్త్రి నివేదిక

న్యూఢిల్లీ, మే 21

తన సోవియట్ పర్యటన గురించి ప్రధాని శ్రీ శాస్త్రి మంత్రిమండలికి నేడు నివేదించారు.

స్నేహ సంబంధాలను దృఢతరం చేయటానికి తనపర్యటన తోడ్పడిందని చెప్పినట్లు తెలుస్తూంది.

సోవియట్ ప్రజలు, నాయకులు తనను అత్యంత ఆదరాభిమానాలతో ఆహ్వానించారని, భారతదేశానికి సంబంధించిన విషయాలపై సోవియటు నాయకులు పూర్తి సహకారాన్ని ఇచ్చారని తెలియచేసినట్లు తెలుస్తూంది.

దిగువ సీలేరు ప్రాజెక్టుకు కోటిరూపాయల ఋణం

తిరుపతి దేవస్థానంవారి నిర్ణయం

తిరుపతి, మే 21

దిగువ సీలేరు ప్రాజెక్టుకోసం రాష్ట్ర ప్రభుత్వానికి తిరుమల తిరుపతి దేవస్థానంవారు ఒక కోటి రూపాయల ఋణం యివ్వడానికి నిన్న ఇక్కడ జరిగిన ట్రస్టుల సమావేశంలో నిశ్చయించారు.

1965-66 బడ్జెట్‌లో పునరుద్ధరణ పనులకు 8 లక్షలు, మత ప్రచారానికి 2 లక్షలు, ఆధ్యాత్మిక ప్రచారంకోసం శ్రీనివాస సంఘానికి 8 లక్షలు మంజూరు చేశారు.

కల్యాణి రిజర్వాయరు వధకం, పావనాశం ఆనకట్ట ప్రాజెక్టుతో సహా నీటి సప్లయి వధకాలకోసం 14 లక్షలు కేటాయించారు.

యాత్రికుల సౌకర్యార్థం అనేక పెద్ద షెడ్డును, ఒక గది కుటీరాలను నిర్మించాలని నిశ్చయించారు. ప్రతి ఫర్లాంగుకు ఒక మంచినీటి కొళాయి ఏర్పాటు చేస్తారు మరో 12 కొత్త బస్సులు కొనాలని కూడా వీరు నిశ్చయించారు.

రెండవ ఘాట్‌రోడ్డు విషయమై త్వరలో నిర్ణయం చేస్తారు. రెండవ ఘాట్‌రోడ్డు శ్రేయస్కరమా లేక రోడ్డే శ్రేయస్కరమా అని ఆలోచించి యీ నిర్ణయం చేస్తారు విద్యుత్ రోడ్డే వధకంపై దాదాపు 10 శాతం కేటాయించారు.

తిరుపతిలో తెలుగు రచయితల సభలు

మే 30నుంచి నాలుగు రోజులు

హైద్రాబాద్, మే 21

అఖిల భారత తెలుగు రచయితల సభ తిరుపతిలో మే 30నుంచి నాలుగు రోజులు జరుగుతుంది.

కార్యక్రమంత్రి శ్రీ డి. సంజీవయ్య సభకు అధ్యక్షత వహిస్తారు. కవి సమ్రాట్ శ్రీవిశ్వనాథసత్యనారాయణ సభలను ప్రారంభిస్తారు. ఆఖరి రోజున గోష్ఠి జరుగుతుంది.

ఉత్తర వియత్నామ్ రాడార్ కేంద్రంపై అమెరికా దాడులు

సైగాన్, మే 21

హనోహయద్వీపానికి ఎదురుగా ఉన్నటువంటి ఉత్తర వియత్నామ్ రాడార్ కేంద్రాలపై, అమెరికా వైమానికదళానికి చెందిన విమానాలు నేడు చేసిన దాడుల ఫలితముగా రాడార్ కేంద్రము ధ్వంసమైనట్లు తెలుస్తున్నది.

21 మునిసిపాలిటీల కౌన్సిలర్ల పదవీకాలం పొడిగింపు

హైద్రాబాదు, మే 21

ఈక్రింది 21 మునిసిపాలిటీల కౌన్సిలర్ల పదవీకాలాన్ని 1965 అక్టోబరు 1 వరకు పొడిగిస్తూ నేడు అసాధారణ గజెట్‌లో ప్రకటన చేశారు.

భువనగిరి, నల్లగొండ, ఆదిలాబాదు, నిర్మల్, మహబూబ్‌నగర్, గద్వాల, నారాయణపేట కరీంనగర్ జగిత్యాల, ఖమ్మం, మెదక్, సిద్దిపేట, తాండూరు, వరంగల్, జనగామ, ముదిగొండ, తిరుపతి, జాడేర్ల గూడెం, రేపల్లె, కాళహస్తి, పిఠాపురం.

డా॥ జయసూర్య పేర రాజధాని నగరములో హోమియోకళాశాల

స్థాపనకు సహకరించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీ బూర్గుల విజ్ఞప్తి

హైద్రాబాదు, మే 21

ప్రజలకు అపార సేవ చేసిన స్వర్గీయ డా॥ జయసూర్య స్మృత్యర్థం నగరంలో హోమియోకళాశాలస్థాపనలో సహకరించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వానికి పార్లమెంటు సభ్యుడు, మాజీ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావు నేడొక విజ్ఞప్తిచేశారు.

స్టేట్ లా కమిషన్ అధ్యక్షులు శ్రీ వి. సత్యనారాయణరావు అధ్యక్షతన ఏర్పడిన డా॥ జయసూర్య స్మారక సంఘం విద్యా సంవత్సరంనుండే నగరంలోజయసూర్యస్మారక హోమియో వైద్య కళాశాలను స్థాపించవలెనని సంకల్పించినది.

ఈస్థానిక సంఘంలో సభ్యులైనటువంటి శ్రీ రామకృష్ణారావు గారు నేడొక ప్రకటనద్వారా తెలియచేస్తూ శ్రీ జయసూర్య ప్రాతఃస్మరణీయులు ప్రముఖ పాత్ర వహించినవారనీ, వారు వెనుకబడినవారికి అపార సేవ చేశారనీ అన్యాయ ఎవరికి జరిగినా సహించక పోయేవారనీ, ఇటువంటి స్వభావాలు కల ఉదారహృదయులు, ధాత, వైద్య వృత్తితో ప్రత్యేక సంబంధము ఉన్నవారైన శ్రీ జయసూర్య స్మృతి తెరిగిపోనీ యరూపనివ్వాలని వారు అభిప్రాయపడినారు.

అమరజీవి నగరంలో స్థాపించబడుతున్నదని హోమియో కళాశాలకు శ్రీ జయసూర్య పేరు పెడితే సముచితంగా ఉండగలదనీ, జయసూర్య జీవించిఉన్న కాలంలో కూడా నాయకులు ప్రజలు అందరూ నగరము హోమియోకళాశాల అవసరమని భావించినట్లు కూడా వివరించారనీ శ్రీ రామకృష్ణారావు తమ విజ్ఞాపనలో పేర్కొన్నారు.

100% వాటర్ ప్రూఫ్
టార్పాలిన్స్ & కేన్వాస్
గంగజి దామ్‌జి & కంపెనీ
తల్ పత్రివాల
84/86, విఠల్ విఠల్ చందన్‌విధి
మజిద్‌బందర్ రోడ్, బొంబాయి-3.
ఫోన్: 326952 |గామ్స్: పోలిన్
కవర్ ఉత్తర |ప్రత్యుత్తరములు
ఇంగ్లీషులో.

నోటీసు

ఫలక్‌నుమా స్టేషన్ వెనుక రోడ్డు సైడుకు సర్వేనెంబరు 208 లో రెండు ఎకరాల పదమూడు కుంటలు, కందికల్ |గామం తాలూకా గర్భి హైదరాబాదుజిల్లా శ్రీమతి కాయమ్మ భర్త పురుషోత్తమరావు బేరూన్ గొలిపురా నివాసి నుండి కొనుటకు ఒప్పందం చేసికొని బయానా ఇచ్చినాను. ఈ కొనుగోలులో ఎవరికైనా ఎట్టి ఆక్షేపణయున్నఎడల ఈ |ప్రకటన లగాయతు 15 రోజులలోగా దీనికి సంబంధించిన దస్తావేదులయుక్తంగా ఈ దిగువ అడ్రసుకు వచ్చి వానిని చూపవలెను. లేనిచో ముద్దతు పూర్తియయిన తర్వాత రిజిష్టరు చేయించుకొనగలము.

ఇట్లు
టి. అనంతకిషనురెడ్డి
కార్మాల్‌గూడా,
సరూర్‌నగర్ పోస్టు
హైదరాబాద్-2.

నేడే చూడండి
హమ్ దివానే
లిబర్టీ - |ప్రకాష్
హైదరాబాద్
అజంతా
సికింద్రాబాద్
రోజు 3 ఆటలు:
3-30, 6-30, 9-30

ఎవరెస్టు పర్వత ఆరోహకులకు జేజేలు

నేపాల్‌లో భారత రాయబారి సందేశం

ఖాట్మండు, మే 21

ఎవరెస్టు పర్వతారోహకులకు జేజేలు అర్పిస్తూ నేపాల్‌లోని భారత రాయబారి శ్రీమన్నారాయణ్ ఒక సందేశం పంపారు.

దేశం అంతా మీ విజయానికి ఎంతో గర్విస్తుందని ఆ సందేశములో తెలియచేశారు.

పర్వతారోహకుల బృందాన్ని నేపాల్‌కు ఆహ్వానిస్తూ "మీకు స్వాగతం పలికే గౌరవాన్ని మాకు ఇవ్వండి" అని కోరారు.

త్వరలోనే కొత్త గనుల అన్వేషణ

10 నెలల కార్యక్రమానికి 2.15 కోట్ల రూ. ల ఖర్చు

ధన్‌బాద్, మే 21

వర్షాకాలం ముగియగానే కొన్ని ముఖ్య ప్రాంతాల్లో లోహపు గనుల అన్వేషణకు |ప్రయత్నాలు సాగించడానికి ఒక |ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలుస్తున్నది.

ఈ గనుల అన్వేషణ రాజస్థాన్‌లోని అరావళిలో, ఆంధ్రప్రదేశ్‌లోని కడప |ప్రాంతపు ఉత్తర భాగములో, బీహార్‌లోని చోటా నాగపూర్‌లో జరుగుతుందని అధికారి శ్యా |ప్రకటించబడింది.

ఈ అన్వేషణ 30 నెలల్లో పూర్తి అవుతుందని, గనులు బయల్పడే |ప్రాంతాలను సూచించగలదని భావించబడుతుంది.

ఈ కార్యక్రమం యొక్క |ప్రాథమిక ఆశయం ఆర్థికంగా లాభసాటిగా వుండే రాగి, సీసం, తుత్తునాగం లాంటి లోహపు గనులను వెలికి తీయడం.

ఈ కార్యక్రమం కోసం |ప్రభుత్వం 2.15 కోట్ల రూపాయలను ఖర్చుపెడుతుంది.

వీటిలో 1.65కోట్ల విదేశీ మారకపు ద్రవ్యాన్ని అమెరికా సహాయంగా ఇచ్చే మూడున్నర కోట్ల డాలర్ల నుండి ఖర్చు పెట్టగలరని అనుకుంటున్నారు.

ఎవరెస్టు శిఖరారోహకులకు చాగ్లా అభినందన

బొంబాయి, మే 21

భారతీయ పర్వతారోహక బృందం ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడము గొప్ప విజయమని కేంద్ర విద్యామంత్రి ఎం. సి. చాగ్లా అభినందించారు.

చాంద్ర విశ్వావసు సం॥
వైశాఖ కృష్ణ సప్తమి
పూర్తి శ్రవణం ప 1-8
సా వ 5-35 మొ; 7-22 వరకు
[శాలివాహన శకము 1-8-1887]
శనివారము
22-5-1965

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

22-5-1965

శనివారము

ఎవరెస్టు విజయము

హిమాలయ పర్వత పంక్తిలోని ఎవరెస్టు శిఖరమును లెఫ్టినెంటు కమాండర్ కోహిలీ నాయకత్వమున వెళ్ళిన బృందం ఆరోహించిన వార్త భారత |ప్రజలందరికి సంతోషము కలిగించినది. దేశీయులెల్లరు యీ బృందమును హృదయ పూర్వకముగా అభినందించుచున్నారు. ఇరువదియేడు వేల తొమ్మిది నూర్లముప్పది అడుగుల యెత్తుగల యీ శిఖరమును ఆరోహించుట అత్యంత కష్టసాధ్యమైన కార్యము. ఇప్పటి వరకు మూడు పర్యాయములు భారతీయులు యీ శిఖరమును ఆరోహించుటకు |ప్రయత్నము గావించినారు. కాని యింతకు పూర్వము ఒకసారి మాత్రమే యిందులో విజయము కలిగినది. గడచినసారి న్యూజిలాండ్ దేశీయునితో కలిసి ఒక భారతీయుడు యీ గౌరవమును సంపాదించి యుండెను. |ప్రస్తుత విజయము పూర్తిగా భారతీయులదే. ఇంగ్లండు, స్విట్జర్లండు, అమెరికా దేశాల బృందాలు యింతకు ముందు యీ శిఖరమును యెక్కి యుండినవి. |ప్రస్తుత భారతీయ బృందము వారు వెళ్ళినతోవలోనే హిమాలయ పర్వత పంక్తులలో |ప్రవేశించి అత్యున్నతమైన ఎవరెస్టు శిఖరమును చేరినారు. అత్యద్భుతమైన యీవిజయానికి శ్రీ కోహిలీ బృందమును సమస్త |ప్రపంచము హర్షించుచున్నది.

అలీగఢ్ విశ్వవిద్యాలయము

అలీగఢ్ విశ్వవిద్యాలయ చట్టములో సవరణలను గావించుచు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ గారొక ఆర్డినెన్సును జారీ చేసినారు. ఈ ఆర్డినెన్సు |ప్రకారము అలీగఢ్ విశ్వవిద్యాలయ కోర్టు ఒక సలహా సంఘముగా పని చేయగలదు; కోర్టు సభ్యుల సంఖ్య మొత్తము యేబది యొకటి; ఇందులో ముప్పది మంది నిజిటర్ (రాష్ట్రపతి) నియమించగలరు. దీనికితోడు విశ్వవిద్యాలయానికి ఒక కార్యవర్గము ఉన్నది ఉపాధ్యక్షులు అధ్యక్షులుగా నుండి, సర్వ వ్యవహారాలను నిర్వహించు యీ కార్యవర్గములో సభ్యులు తొమ్మండుగురు; ఇందులో యేడుగురిని విజిటర్ నియమించగలరు. |ప్రస్తుత కోర్టు కార్యవర్గములు తొలగిపోయి వాని స్థానములో |కొత్తవి రాగలవు, త్వరలోనే యీ సంఘాలు యేర్పడగలవని ఆశించుచున్నాము.

గడచిననెలలో జరిగిన సంఘటనలు అలీగఢ్ విశ్వవిద్యాలయములో మత తత్వపూరితమైన దుష్టశక్తులు విజృంభించి, కలుగజేయుచున్న సంక్షోభానికి మంచి నిదర్శనములై యున్నవి. అందు చేత యిటువంటి శక్తులను తొలగించి, విశ్వవిద్యాలయములో నిర్మలమైన, వైజ్ఞానికమైన జాతి |శేయస్సుకు అనుగుణమైన వాతావరణము వ్యాపింపజేయుటకు అవసరమైన చర్యలను తీసికొనవలసి యుండును. |ప్రస్తుతము రాష్ట్రపతి జారీచేసిన ఆర్డినెన్సు ఉద్దేశము యిదియే నని చెప్పవచ్చును. అలీగఢ్ విశ్వవిద్యాలయములో పాకిస్తాన్ మనస్తత్వముగల శక్తులు విచ్చలవిడిగా చెలరేగి, జాతీయ సమైక్యతను విచ్ఛిన్నముచేయు విధానాలను అనుసరించుచు, దేశ |ద్రోహకరమైన కార్యక్రమాలను అమలు జేయుచున్నట్లు కొన్ని వార్తలు తెలుపుచున్నవి. కావున యీ విషయమై అ|ప్రమత్తతతో వ్యవహరించి, కావలసిన కటుదిట్టాలను చేయవలసి యుండును. కేంద్ర |ప్రభుత్వ విద్యాశాఖ, విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు తదితర అధికారులు గట్టిగా వ్యవహరించవలసి యుండును.

కొంతకాలము |క్రింద బనారస్ విశ్వవిద్యాలయానికి వర్తించు ఆర్డినెన్సు ఒకటి జారీ చేయవలసి యుండెను. |ప్రస్తుతము పార్లమెంటు సభ్యులతో కూడిన ఒక సంఘము ఆ విశ్వవిద్యాలయానికి అవసరమైన చట్టము నొకదానిని సిద్ధముజేయుచున్నది. ఇదేవిధముగా అలీగఢ్ విశ్వవిద్యాలయానికి అనుగుణమైన చట్టము నొకదానిని సిద్ధము చేయించవలసి యుండును. అలీగఢ్ విశ్వవిద్యాలయము నుండి మతపాడిక శక్తులను, జాతీయ విచ్ఛిన్నకరశక్తులను తొలగించుటకు తక్షణమే సమర్థవంతమైన కృషి జరుగవలసి యుండును. కేంద్ర మంత్రి శ్రీ యం. సి. చాగ్లా యీ విషయమై అనుసరించుచున్న విధానము |ప్రశంసనీయమైనది. చాగ్లా గారి కృషి ఫలించి అలీగఢ్‌లో ఆరోగ్యకరమైన, జాతి|శేయస్సుకు అనుగుణమైన వాతావరణం యేర్పడగలదని ఆశించుచున్నాము.

అలీగర్ విశ్వవిద్యాలయం

న్యూఢిల్లీ, మే 21

నిన్న రాష్ట్రపతి జారీ చేసిన ఆర్డినెన్సును అనుసరించి అలీగర్ ముస్లిం విశ్వవిద్యాలయం యొక్క ప్రో వైస్ ఛాన్సలర్ పదవి రద్దు చేయబడలేదని కేంద్ర విద్యా మంత్రాలయం నేడు ఒక |ప్రకటనలో స్పష్టం చేసింది.

'పాక్ - భారత్‌ల మధ్య యుద్ధాన్ని ప్రేరేపించవద్దు

— శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విజ్ఞప్తి

బెంగుళూర్, మే 21

పాకిస్తాన్-భారతల మధ్య ఎలాంటి యుద్ధము చెలరేగినా ఉభయ దేశాలు నాశనమవుతాయని ఈ దృష్టితో ఈ రెండు దేశాల |ప్రజలు యుద్ధ నివారణకు కావలసిన జాగ్రత్తలని తీసుకోవలసిందని నిన్న ఇక్కడ సర్వోదయ నాయకులు శ్రీ జయ|ప్రకాశ్ నారాయణ్ విజ్ఞప్తి చేశారు.

ఈ ఇరుదేశాలవారు యుద్ధముకోరడములేదు. కాబట్టి యుద్ధాన్ని నివారించ వచ్చు. అనవసరంగా ఈదేశాన్ని సమరసంకులములోకి దింప డానికి కొందరు |ప్రజలు, పార్లమెంటు సభ్యులు, పార్టీల నాయకులు, |ప్రయత్నిస్తున్నారని శ్రీ నారాయణ్ ఆరోపించారు.

శ్రీ నారాయణ్ ఇక్కడ జరుగుతున్న అఖిల భారత కోర శాంతి సేనా శిబిరానికి |ప్రారంభోత్సవము చేశారు.

ఈ శిబిరములో దేశములోని వివిధ విశ్వవిద్యాలయాలనుండి 90 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు.

పాక్-భారతల మధ్య సరిహద్దు వివాదాన్ని పరిష్కరించడానికి సరిహద్దు కమిషన్‌ను నియమించి వివిధ అంశాలను చర్చించాలని సర్వసేవా సంఘమువారు సూచించారని, చిన్న చిన్న సంఘటనలే యుద్ధానికి దారితీస్తాయని శ్రీ జయ|ప్రకాశ్ అన్నారు.

ఐక్యరాజ్య సమితి నియమావళిని సవరించి |ప్రధాన కార్యదర్శికి |ప్రత్యేక అధికారాలనిచ్చి, ఏదేశాలమధ్యనైనా సరిహద్దు తగాదావస్తే వెంటనే కాల్పుల విరమణ చేయించి, తన స్వంత బాధ్యతపై పరిష్కారానికి మార్గాలు సూచించాలనేది రెండో సూచన అని శ్రీనారాయణ్ అన్నారు. భారత|ప్రధాని సర్వసేవాసంఘసూచనలను ఆచరణలోకి తేవలసిందని ఆయన కోరారు.

రు. 5 లక్షల బంగారం స్వాధీనం

బొంబాయి, మే 21

గత గురువారము సాంతా |క్రజ్ విమానాశ్రయములో దిగిన ఒక బ్రిటిష్ జాతీయునినుండి కస్టమ్స్ అధికారులు రు. 5.5 లక్షల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈతనివద్ద ఒకొక్కటి కిలోబరువుగల 88 బంగారు కడ్డీలు పట్టుబడినవి.

నాగా దుండగీండ్రి అణచివేత

ఇంఫాల్, మే 21

ఎగువబర్మాకు అనుకొని మణిపూర్ సబ్‌డివిజన్‌లోని చెంగ్‌నౌవల్ |ప్రాంతములో సాగిస్తున్న అనేక నేరాలకు కారకులైన నాగాదుండగీండ్రిజట్టును రక్షకదళం మట్టుపెట్టింది.

ఈదళనాయకుడని చెప్పబడుతున్న కుమార్ ఆనర్ మరో ఇద్దరూ అరెస్టు చేయబడ్డారు. మరో 80మంది నాగా దుండగీండ్రి కూడా పట్టుబడ్డారు.

|ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉంది.

లాతితిల్లా - దుమాబారి ప్రాంతంలో పాక్‌చే భారీ ఎత్తున కాల్పులు

—మన రక్షణ దళాలచే ఎదురు కాల్పులు

షిల్లాంగ్, మే 21

నిన్న ఉదయం అస్సాం-తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోని లాతితిల్లా-దుమాబారి ప్రాంతంలో ఆప్రకటితముగా పాకిస్తాని సైనికులు జరిపిన కాల్పులకు భారత సరిహద్దు రక్షణ దళాలు ఎదురు కాల్పులుజరిపి వెనక్కి నెట్టివేసినట్టు వార్తలుచేరుతున్నాయి.

మనసైనికులు జరిపిన కాల్పులకు పాకిస్తాన్ సైనికులు చాలామంది చనిపోయినట్టు, గాయపడినట్టు అధికార |వర్గాలు తెలియచేస్తున్నారు.

పాకిస్తానీ దళాలు మొత్తం ఏడుదలల రౌండ్సు కాల్పులు జరపగా మన పక్షములో ఒక వ్యక్తి మరణించారని |ప్రతినిధి వెల్లడించారు.

మన రక్షణ దళాలు స్వయం రక్షణకోసం తప్పనిసరి అయినపుడేకాల్పులు జరిపారు. ఇక పాకిస్తాన్ సరిహద్దు దళాల స్థానే మన సైనిక దళాలను సరిహద్దు పొడుగునా కేంద్రీకరించి భారీ యెత్తున కాల్పులు జరిపారని తెలుస్తున్నది.

పాకిస్తానీ దళాలు గత మూడు వారాలనుండి |ప్రతిరోజు ఈ |ప్రాంతములో కాల్పులు సాగిస్తూనే వున్నారని, ఇక మిగతా |ప్రాంతాలలో పరిస్థితి |ప్రశాంతంగానే వున్నదని వివరాలు తెలుపున్నాయి.

చిన్న వార్తాపత్రికల విచారణ

గౌహతి, మే 21

చిన్న వార్తాపత్రికల విచారణకమిటీ ఇక్కడ తన రెండుదినాల విచారణను ముగించింది.

పత్రికలసంపాదకులు షిల్లాంగ్ జర్నలిస్టుల సంఘం |ప్రతినిధులు, |ప్రభుత్వ సమాచారశాఖ అధికారులను విచారించారు. ముఖ్యమంత్రితో కూడా కలిసి సంప్రదింపులు జరిపారు.

సభ్యులలో కొంతమంది త్రిపురా వెళ్ళి అక్కడ విచారణ జరుపుతారు.

కేంద్ర, రాష్ట్ర|ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు

వ్యత్యాసం త్వరగా పోవాలని ఆర్థికమంత్రి అభి|ప్రాయం

హైదరాబాదు, మే 21

రాష్ట్ర, కేంద్ర |ప్రభుత్వోద్యోగుల జీతాలమధ్య వ్యత్యాసాన్ని వీలయినంత త్వరలో తొలగించాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ ఎం. చెన్నారెడ్డి |పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు. జీతాలవిషయంలో రాష్ట్ర కేంద్ర |ప్రభుత్వాలు ఒకే విధానాన్ని అవలంబించాలని ఈ విషయాన్ని తాను ఇదివరకే నాల్గవ వైతాన్సు కమిషన్ దృష్టికి తీసుకొని వచ్చానని చెప్పారు.

రాష్ట్ర |ప్రభుత్వోద్యోగులు తమ కోర్కెలపై ముఖ్యమంత్రితో మాట్లాడనుకున్నారు కాబట్టి ఆ విషయము గురించి తాను వ్యాఖ్యానించబోవటం లేదని అన్నారు.

పారి|శ్రామిక వివాదం

హైదరాబాద్, మే 21

కాళహస్తిలోని 1. జయరాం మెటల్ వర్క్సు ఫ్యాక్టరీ, 2. కృష్ణా మెటల్ వర్క్సు, 3. వెంకటేశ్వర మెటల్ ఇండస్ట్రీస్, 4. శ్రీనివాస మెటల్ వర్క్సు, 5. రామచంద్ర మెటల్ వర్క్సు, 6. సాయి మెటల్ వర్క్సు, 7. వెంకటాచలపతి మెటల్ వర్క్సు, 8. రామకృష్ణా మెటల్ వర్క్సు, 9. మహేశ్వరా మెటల్ వర్క్సు 10. పదాలయా మెటల్ వర్క్సు, యాజమాన్యం వారికీ, కార్మికులకూ మధ్య తలెత్తిన పారి|శ్రామిక వివాదాన్ని తీర్చునకయి ఆంధ్ర|ప్రదేశ్ |ప్రభుత్వం హైదరాబాదులోని కార్మిక న్యాయస్థానానికి పంపించింది.

'మన సరిహద్దు వివాదాలపై ఎవరేమన్నా ఆందోళన చెందకూడదు'

శ్రీ మీనన్ సలహా

బొంబాయి, మే 21

కన్ బాడవా|ప్రాంతములో భారత దేశ పరిస్థితిపై సోవియట్ |ప్రభుత్వం స్పష్టముగా జలపర్చలేదనే విమర్శను నిన్న శ్రీ వి. కృష్ణమీనన్ ఖండించారు.

మన సరిహద్దులు మనవే ఎవరేమన్నా, ఎలా సమర్థించినా మనకు అనుమానాలు ఉండక్కరలేదు. మనకే కొన్ని అనుమానాలు ఉండడమువల్ల ఈవిమర్శలు వస్తున్నాయని శ్రీమీనన్ వ్యాఖ్యానించారు.

ఒకవేళ వివాదమన్నా భారతీయ సార్వభౌమికత్వాన్ని ఎవరూ ఉల్లంఘించరాదని సోవియట్ |ప్రభుత్వము స్పష్టముగా |ప్రకటించిందని మాజీ రక్షణమంత్రి అన్నారు. ఏమైనా చెప్పడానికి మనకే అధికారము ఉంది. అంతేకాని రష్యా ఇంకా ఇతర దేశాలు ఏమంటున్నాయనే గొడవ పడనవసరం లేదని శ్రీ మీనన్ అన్నారు. ఆయన ఇండో - అరబ్ సంఘము సమావేశములో మాట్లాడుతూ పై విధముగా |ప్రసంగించారు.

కువైట్ షేక్‌తో డా. జకీర్ హుస్సేన్ చర్చలు

కువైట్, మే 21

భారత ఉప రాష్ట్రపతి డా॥ జకీర్ హుస్సేన్ నిన్న ఇక్కడ కువైట్‌కు రాజవారసుడయిన ఉప అమీర్ షేక్ సాహ అల్ సాలెమ్ సాబాతో ఉభయ దేశాలకు సంబంధించిన విషయాలపై ఒక గంటసేపు చర్చలు జరిపారు.

నిన్ననే ఇక్కడికి అధికార పర్యటనపై వచ్చిన డా॥ హుస్సేన్ తమసంభాషణలలో అంతర్జాతీయ పరిస్థితిని వివిధ అరబ్ దేశాల సమస్యలనుకూడా చర్చించారు.

ఎన్నికల నియమావళికి సవరణలు

పి.ఎస్.పి. పార్లమెంటరీబోర్డు సూచనలు

న్యూఢిల్లీ, మే 21

ఎన్నికల్లో ఖర్చులు తగ్గించటానికి అభ్యర్థులు అనవసరంగా నిలబడకుండా మంత్రులు ఎన్నికలముందు చేసే వాగ్దానాల |ప్రభావం లేకుండా చేయటానికి |ప్రజా సోషలిస్టు పార్లమెంటరీ బోర్డు ఎన్నికల కమిషన్‌కు కొన్ని సూచనలు చేసింది.

అభ్యర్థులు నామినేషన్ రోజుకు పోలింగు రోజుకు మధ్య శాసన సభ నియోజకవర్గమైతే ఒకమోటారుకారు పార్లమెంటు నియోజకవర్గమైతే రెండు శకటాలకు మించి ఉపయోగించకూడదని. పోలింగుకు ముందు వారంరోజులపాటు లౌడ్‌స్పీకర్లు ఉపయోగించకూడదని సూచించారు.

ఏడుదినాల ముందే |ప్రభుత్వమే వోటరు స్లిప్పులను |ప్రతి యింటికీ పంపకము చేయాలని అన్నారు.

అభ్యర్థులు ఊరికే నిలబడకుండా ఉండాలంటే అలాంటి ఇండిపెండెంటు అభ్యర్థులు నామినేషన్‌తో పాటు 500,1000 ఓటర్ల సంతకాలు కూడా పంపాలని సూచించారు.

రాజకీయ పార్టీలకు కంపెనీలు విరాళాలివ్వటాన్ని |ప్ర.సో.పార్టీ వ్యతిరేకించింది.

ఏకంపెనీకైనా యీనా రాష్ట్ర, కేంద్ర |ప్రభుత్వాలలో కాంట్రాక్టులున్నట్లయితే, ఆ కంపెనీల డైరెక్టర్లుగాని, మేనేజింగు డైరెక్టర్లుగాని ఎన్నికల్లో పోటీ చేయనివ్వకూడదని చెప్పారు.

నామినేషన్ దాఖలు చేసిన తేదీ నుంచి ఏ మంత్రిగాని ఏ అధికారిగాని ఏ|పాలెక్టుగాని ఏ సంస్థగాని స్థాపిస్తామని హామీలు ఇవ్వటము ఎన్నికల చట్టము |క్రింద నేరముగా పరిగణించాలని సూచించింది.

నేషనల్ గైడెన్స్ కౌన్సిల్ పునర్నిర్మాణం

ఖాట్మండు, మే 21

నేషనల్ గైడెన్స్ కౌన్సిల్‌ను మొన్న రాజమహేంద్ర పునర్నిర్మాణం చేశారు. ఈ కౌన్సిల్ సభ్యత్వాన్ని విస్తృతం చేశారు. కాని మాజీ విదేశాంగ మంత్రి రిషేకేష్ షాను, మాజీ |ప్రధాని టంకా |ప్రసాద్ ఆచార్యను మాత్రం యీ కౌన్సిల్ నుండి తొలగించారు. రాజు యీ కౌన్సిల్‌కు అధ్యక్షుడు నేపాలోని 14 జోనల్ పంచాయతుల అధ్యక్షులకు యీ కౌన్సిల్‌లో స్థానం కల్పించారు.

కర్నూలు జిల్లాలో నెహ్రూ స్మారక నిధి సంఘం ఏర్పాటు

కర్నూలు, మే 21

స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ స్మారక నిధికి గాను కర్నూలు జిల్లా దాదాపు 6 లక్షల 25 వేలు వసూలు చేయాలని ప్రభుత్వం జిల్లాకలెక్టరును కోరిది. తర్వాత |క్రింది సభ్యులతో నెహ్రూ స్మారకనిధి జిల్లా సంఘము ఎన్నుకోబడింది |ప్రథమ సమావేశం ఈనెల 27 న ప్రారంభ మగును. ఈ సంఘానికి జిల్లా కలెక్టరు అధ్యక్షులుగాను, జిల్లాపరిషత్తు అధ్యక్షుడు ఉపాధ్యక్షులుగాను, స్థానిక స్టేట్ బ్యాంకు ఏజంటు కోశాధికారిగాను వ్యవహరిస్తారు. సభ్యులుగా జిల్లాలోని శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, లోకసభ సభ్యులు, రాజ్యసభ సభ్యులు గాక ఆదోని, కర్నూలు, నంద్యాల పురపాలక సంఘ మాజీ అధ్యక్షులు, జిల్లా వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ నాంజీమూంజీ, జిల్లా పంచాయతీ మండలి అధ్యక్షులు శ్రీ ఐ. తిమ్మారెడ్డి, సమితి అధ్యక్షులు శ్రీ ఎం.జి. రామన్న (ఎమ్మిగనూరు), వై. నారాయణ రెడ్డి (కోయిలకుంట్ల), బి.పి. శేషారెడ్డి, జిల్లాకాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ సి.పి. తిమ్మారెడ్డి, మహిళల తరపున శ్రీమతి పి. వసుంధరా దేవి ఉన్నారు.

అభివృద్ధి చెందే అవకాశమున్న వివిధ లఘు పరిశ్రమలు

ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, మే 21

కేంద్ర పరిశ్రమల సరఫరా మంత్రిత్వ శాఖలోని కేంద్ర లఘుపరిశ్రమల సమితివారు 600 పరిశ్రమలను లఘు పరిశ్రమల పథకం క్రింద అభివృద్ధి పరచవలసిన అవకాశము ఉందని ఒక ప్రకటన చేశారు.

ఈ పరిశ్రమల్లో కొన్ని ముఖ్యమైనవి ఇవి: ప్లాస్టిక్, రంగులపరిశ్రమ, వివిధ రసాయన ఫార్మస్యూటికల్, రబ్బర్, ఆహార ప్యాకింగ్. కాగితం, గ్లాసు, కర్రె, మెకానికల్, చేతిపరికరాలు, వ్యవసాయ- విద్యుత్ పరికరాలు మొదలయిన పరిశ్రమలు.

లేఖిని

షేకబ్దుల్లా, రాజాజీ, జయప్రకాష్

ఆర్యా!

రాజాజీ, జయ|ప్రకాశ్‌లను కూడా షేక్ అబ్దుల్లామాదిరిగానే నిర్బంధలో వుంచాలనీ వీరంతా దేశానికి శత్రువులనీ ఈమధ్య కొందరు చేసే నినాదాలు సామాన్య జనానికి, జనసంఘం వారికి ఉత్సాహం గొలిపేట్లుగా వున్నా, కాస్తోకూస్తో రాజకీయాలు తెలిసి తమకు తాము ఉదేశాలకు లోనుగాకుండా ఆలోచించుకొనేవారికి మాత్రం ఆశ్చర్యం గొల్పేదిగావున్నది.

షేకబ్దుల్లా దేశానికి శత్రువుకాదు అని రాజాజీ |వాసినందుకుగాను రాజాజీ దేశద్రోహి అయినాడు. స్వతంత్ర కాశ్మీరు కోరుతున్నందుకు షేకబ్దుల్లా దేశద్రోహి అయినాడు. వీరిని రాజద్రోహులుగా పరిగణించి తక్షణమే ఉరివేయాలని ఉపన్యాసాలిచ్చేవారు దేశభక్తులుగా పరిగణించబడుతారు!

షేకబ్దుల్లా చేస్తున్న వాదం యీ నాటిది కాదు. ఒకప్పుడు ఆయనకు యీ దేశం బ్రహ్మరథంపట్టింది. అబ్దుల్లా కాశ్మీరు విషయములో తనభావాలను మార్చుకోలేదు. అయినప్పుడు అబ్దుల్లాను ఎందుకు |ప్రభుత్వం విడుదలచేసింది? అబ్దుల్లాను విడుదల చేసినప్పుడు ఆయన-ఇండియా పాకిస్తాన్‌లకు రాజీకుదురుస్తాడని ఆశించారు. నెహ్రూ |బతికివున్నట్లయితే అబ్దుల్లా వైఖరి ఏ విధంగా వుండేదో చెప్పడం కష్టము. నెహ్రూ మరణానికి కొద్ది రోజులకు పూర్వమే అబ్దుల్లాను విడుదల చేశారు. ఆయన పాకిస్తాన్ వెళ్ళడము అక్కడి నాయకులతో మంతనాలు జరపడము సంభవించింది. కాశ్మీరు విషయములో మాత్రము అబ్దుల్లా తన వైఖరిని మార్చుకోలేదు. శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి |ప్రభుత్వము ఏ ఉద్దేశముతో అబ్దుల్లాకు స్వేచ్ఛయిచ్చింది? విదేశాలకు వెళ్ళడానికి ఎలాఅనుమతించారు?

కాశ్మీరుసమస్యేకాదనీ. అది ఏనాడో పరిష్కారమయిపోయిందని పైకి ఎన్ని చెప్పినా యీసమస్యపై పాకిస్తాన్‌తో సంప్రదింపులకు ఎప్పుడూ సిద్ధముగానే వున్నామని కూడా పైమాటలు చెప్పేవారు అంటున్నారు. కాశ్మీరుసమస్యేకాదని ఒకవైపున అంటారు; మరోవైపున యీ సమస్య పరిష్కారానికి సంప్రదింపులకు సిద్ధమేనంటారు.

రావణాసురుడి కాష్టం మాదిరిగా కాశ్మీరుసమస్య రెండుదశాబ్దాలనుంచి అపరిష్కృతముగానే వుండిపోయి ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య చిచ్చుపెడుతున్నది. పాకిస్తాన్ నేడు చైనా కౌగిలిలోకి పోవడానికికూడా చాలావరకు కాశ్మీరుసమస్యే కారణం. ఒకప్పుడు-ఎప్పుడో కాదు 1962లోనే-చైనా, ఇండియావివాదం తీవ్రరూపం దాల్చి దేశమంతా అట్టుడికినట్లు ఉడికిపోయింది. నేడు చైనాను విస్మరించాము. పాకిస్తాన్ చైనాస్థానం ఆక్రమించింది. పాకిస్తాన్, చైనాలను రెంటినీ ఎదుర్కొగల శక్తివున్నదా లేదా అనే ఆలోచనకాదు. మన విదేశాంగ విధానం ఏమిటో |ప్రభుత్వానికి తెలియదు; |ప్రభుత్వాన్ని విమర్శించేవారికి తెలియదు.

|గుడ్డివాడు |గుడ్డివాడికి దారి చూపించినట్లుగా యీదేశ పరిస్థితి ఉన్నది.

చైనా మనకు శత్రుదేశమా లేక పాకిస్తాన్ శత్రుదేశమా లేక రెండూ శత్రుదేశాలేనా అనేది ముందుగా నిర్ణయించుకోవాలి. పాకిస్తాన్‌కూడా మన శత్రుదేశమే అయితే, మనకు మిత్రదేశమేది అనేదికూడా ఆలోచించుకోవాలి. రష్యా మనకు మిత్రదేశమని అనుకొంటే, రష్యా పాకిస్తాన్‌కు శత్రుదేశము కాదే! అయూబ్, భుట్టోలు రష్యా వెళ్ళి అక్కడ నాయకులతో సంప్రదించి రష్యా- పాకిస్తాన్ సంబంధాలను మెరుగు పరచుకొన్నారు. మీ సరిహద్దు వివాదాలను రాజీగా చర్చలద్వారా పరిష్కరించుకోండి" అని రష్యా ఉభయులకూ సలహా ఇస్తున్నది. రష్యాను మనము ఎంతగా ఆశ్రయిస్తున్నామో పాకిస్తాన్ కూడా అంతే ఆశ్రయిస్తున్నది. ఇండియా కోసము పాకిస్తాన్‌తోకాని, పాకిస్తాన్ కోసము ఇండియాతోకాని కజ్జా పెట్టుకోడానికి రష్యా సిద్ధముగాలేదు. ఆ అవసరము సోవియట్ నాయకులకు లేదు.

అమెరికా మనకు మిత్రదేశమనుకొంటే, పాకిస్తాన్‌కు అది శత్రుదేశం కాదు గదా? అమెరికా పెట్టుబడులు యీరెండు దేశాలలోను ఉన్నాయి. ఈరెండు దేశాలు తమలో తాము పోట్లాడుకొని నాశనమైతే, తమపెట్టుబడులు మునిగి పోతాయేమోననే భయము అమెరికాకుండకతప్పదు. పైగా యీరెండు దేశాలలో ఎడీకమ్యూనిస్టు |ప్రభావము |క్రింది పోవాలని అమెరికా ఆశించదు. రష్యాకూడా ఇదే విధముగా యీరెండు దేశాలలో ఏదీ అమెరికా |ప్రభావం |క్రిందికి పోవాలని కోరదు.

నేడు ప్రపంచ యుద్ధాన్ని-చైనా మినహా- ఏ దేశమూ కాంక్షించడము లేదు. ప్రపంచ యుద్ధం వస్తే నేగానికమ్యూనిజం వ్యాపించదని చైనా విశ్వసిస్తున్నది. అయితే కమ్యూనిస్టు సిద్ధాంతములో చైనాకు ఎంత విశ్వాసమున్నదో చెప్పడం కూడా కష్టమే. కమ్యూనిస్టుచైనాకు, సైనిక నియంతృత్వంగల పాకిస్తాన్‌కు పొత్తు కుదిరిన రీతిని గురించి ఆలోచిస్తే నేడు |ప్రపంచంలో సిద్ధాంతాలకు విలువేలేదేమోనని తోస్తుంది. "నా శత్రువు శత్రువు నా మిత్రుడు" అనేదే నేటి సిద్ధాంతం కాని "ఇజా"లు నేటి సిద్ధాంతాలు కావని తోస్తున్నది.

ఈ సంగతి ఇలాఉండగా ఇండియా సంగతి పరిశీలిద్దాము. ఇండియాశాంతిని కాంక్షిస్తున్నది. దేశ పురోగమనం శాంతిమీదనే ఆధారపడిఉన్నది. |ప్రపంచంలో ఎక్కడ ఘర్షణ|పారంభమైనా రాజీకి వివాదాలను పరిష్కరించుకోవాలని బోధలుచేస్తున్నాము. రాజీ అనేది ఇచ్చిపుచ్చు కోవడముపై ఆధారపడి ఉంటుంది. పాకిస్తాన్ నిన్న మొన్నటి వరకు ఇండియాలో భాగమే. అక్కడి ప్రజలకు ఇక్కడి |ప్రజలకు అనేకరకాల సంబంధాలున్నాయి. బంధువులున్నారు. మిత్రులున్నారు. ఒక రకంగా చూస్తే ఇది కుటుంబ కలహం వంటిది. దీనిని రాజీగా పరిష్కరించుకోడానికి కృషి చేయడం ఉభయ దేశాల ధర్మం. ఆ ధర్మాన్ని పాటించే భారత|ప్రభుత్వము సంప్రదింపులకు సదా సిద్ధమంటున్నది. అనసంఘంవారు తదితరమతోన్మాదుల పేర్రేపణలకు |ప్రభుత్వము లొంగిపోకుండా, ఎంతో ఓర్పుతో వ్యవహరిస్తున్నది. రాజాజీ, జయ|ప్రకాశ్‌లు ఇండియా పాకిస్తాన్ సమస్యను పరిష్కరించుకోవాలనీ, శాంతియుతంగా యీ పనిచేసి కోవాలని సూచిస్తున్నారు. అబ

"సాంకేతిక స్వరాజ్యం" కోసం భారత దేశం జరుపుతున్న పోరాటం

రాజకీయ స్వాతంత్ర్యాన్ని సంపాదించిన తరువాత భారత ప్రభుత్వం, కీ. శే పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వం క్రింద సోవియట్ యూనియన్ లాంటి మిత్రదేశాల సన్నిహిత సహకారంతో దేశంలోని సాంకేతిక విద్యాభోధనను మెరుగు పర్చడంలో ప్రశంసనీయమయిన కృషి చేసింది. దేశపు వైజ్ఞానిక, సాంకేతిక అభివృద్ధికి నెహ్రూ ప్రత్యేక ప్రాముఖ్యం నిచ్చేవారు. 1955 ఫిబ్రవరి 2వ తేదీన్ భారత-సోవియటు ఆర్థిక, సాంకేతిక సహకారానికి పదేళ్లపూర్తి అయాయి. థిలాయ్ ఒప్పందం పైసంతకాలు చేయడంతో ఆ సహకారం, ప్రారంభమయింది. ఒక దశాబ్ద లోపలే లోకారో ఒప్పందం పై కూడా సంతకాలు జరిగాయి.

1955 ఫిబ్రవరి 21వ తేదీన లోన్లో భారతీయ ఇంజినీర్ల సంస్థ 45 వ వార్షికమహాసభను ప్రారంభిస్తూ విద్యామంత్రి శ్రీ యమ్. సి. చాగ్లా, దేశం "సాంకేతిక స్వరాజ్యాన్ని" సాధించాలని దారిద్ర్యాన్ని అలసత్వాన్ని దేశం నుంచి నిర్మూలించి వేయాలని ఉద్బోధించారు. సాంకేతిక నిపుణుల కొరతను తీర్చడ కోసం, విద్యామంత్రిత్వశాఖ, సాంకేతికవిద్యాభోధనకు అన్నిటి కంటే ఎక్కువ ప్రాధాన్యం నివ్వడానికి నిశ్చయించిందని అమంత్రిచెప్పారు. ఈసందర్భంలో సోవియట్ యూనియన్ ఇస్తున్న సాంకేతిక సహకారం, సాంకేతికస్వరాజ్యాన్ని సాధించడంలో మనకు ఎంతవరకు తోడ్పడనదీ తెలుసుకోడానికి ప్రయత్నించడం సమంజసంగా వుంటుంది.

సోవియట్ యూనియన్ నుంచి ప్రస్తుతం విలువయిన ఆర్థిక, సాంకేతిక సహకారాన్ని పొందుతూన్న చాలా ఆసియా ఆఫ్రికా దేశాలలో భారతదేశం ఒకటి భారతదేశంలో, ఇనుము, ఉక్కు. భారీ యంత్ర పరిశ్రమలు, ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ పరిశ్రమ, నూనె, బొగ్గు, విద్యుత్ పరిశ్రమలు, మందులు మొదలయిన 40 పారిశ్రామిక సంస్థలను నెలకొల్పడంలో సోవియట్ యూనియన్ సహాయం చేస్తోంది. భారతదేశాన్ని సందర్శించే వారెవరూ, దేశంలో ఎక్కడో ఒకచోట యీ సోవియట్-భారత సహకార చిహ్నాలను చూడకుండా వుండరు. అవి దేశమంతటా నెలకొల్పబడుతున్నాయి. భారతరాష్ట్రపతి డాక్టర్. రాధాకృష్ణన్ ఇలా అన్నారు. మీరు భారతదేశాన్ని సందర్శించినప్పుడు లొంబాయికి వెళ్ళండి. అక్కడ ఒక సాంకేతిక సంస్థ వుంది. థిలాయ్‌కి వెళ్ళండి, అక్కడ మీ సొంత ఉక్కు పరిశ్రమ వుంది. అక్కడ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ వుంది. నైవేలికి వెళ్ళండి. లిగ్నైట్ ప్రాజెక్టు కనిపిస్తుంది. ఇవన్నీ సోవియటు సహాయంతో నిర్మింపబడుతున్నవే. అలాగే దేశంలో చాలా చోట్ల మీకు యీ భారత-సోవియటు సహకార చిహ్నాలు కనిపిస్తాయి. (1964 సెప్టెంబరు 11వ తేదీన మాస్కోలో చెప్పిన మాటలు) సోవియటు అధ్యక్షులు మికోయాన్ మాటలలో చెప్పాలంటే, థిలాయ్‌లోని వెటుడు కొరిముల. ఎ ఓపెన్ హెర్తు కొలుములవెలుగులు, అంక్లేశ్వర్‌లోని నూనె తవ్వకపు యంత్రాలు, నైవేలి విద్యుత్ కేంద్రంలోని దీపాలు ఇవన్నీ కూడ సోవియట్ భారత సహకారానికి ఉజ్వలమయిన నిదర్శనాలు.

సాంకేతిక సిబ్బందిని తర్ఫీదు చేయడంలో సహాయం

సోవియట్ యూనియన్ చేస్తున్న యీ నిస్స్వార్థ సహాయం, పెట్టుబడి పరికరాలను నిపుణులను సప్లయి చేయడానికే పరిమితమయి వుండలేదు. భారతీయ ఇంజనీర్లకు సాంకేతిక నిపుణులకు తర్ఫీదు ఇవ్వడం కూడ జరుగుతోంది దానివల్ల విదేశీ సహాయము అవసరం లేకుండానే వారు పెద్దపెద్ద యంత్రాగారాలను నిర్మించుకో గల్గుతారు బహుళ ప్రయోజనంగల యంత్రాగారాలను నెలకొల్పడానికీ, వాటిని విజయవంతగా నడపడానికీ, యంత్రాలూ యంత్ర పరికరాలకంటే మళికితులయిన సాంకేతిక సిబ్బంది ఎక్కువ ముఖ్యమని చెప్పనవసరం లేదు.

ఈ సందర్భంలో 1958 బొంబాయిలో నెల్పుకొల్పబడిన భారతీయ సాంకేతిక సంస్థ (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీని) గురించి ప్రత్యేకంగా చెప్పాలి. దేశంలో సాంకేతిక విద్యాబోధనకు ఆ సంస్థ గొప్ప సౌకర్యాలను కలుగ జేస్తోంది. భవిష్యత్తులో భారతీయ పరిశ్రమలు స్వతంత్రమవడానికి అవసరమైన సాంకేతిక సిబ్బందిని తర్ఫీదు చేస్తోంది సోవియట్ యూనియన్ ఇచ్చే నిధులతో యునెస్కో సంస్థ ఆధ్వర్యాన యీ సంస్థ నెలకొల్పబడింది. అక్కడి పరికరాలకోసం, సాంకేతిక నిపుణులకోసం, యునెస్కోనుండి 1.2 కోట్ల రూపాయలు భారత దేశానికి ఇవ్వబడ్డాయి. అందులో ఎక్కువభాగం సోవియటు యూనియన్ యిచ్చినదే. ఆ సహాయమే గాక: ఉభయ దేశాలూ చేపట్టిన ద్విగత ఒడంబడిక ననుసరించి సోవియట్ యూనియన్‌నుంచి మరో 80 లక్షల రూపాయలను కూడా భారత ప్రభుత్వం తీసుకుంది. ఇది పరికరాలు నిపుణుల సర్వీసులరూపంలో ఇవ్వబడింది. భవనాని కీ, నిర్వహణ ఖర్చులకు మన ప్రభుత్వము 5కోట్లరూపాయలు పెట్టుబడిపెట్టవలసి వచ్చింది.

పూవాయ్ సరస్సు తీరాన నిర్మింపబడిన యీ భారతీయ సాంకేతికవిద్యా సంస్థ భారతదేశములోని 5 సాంకేతిక విద్యాసంస్థలలోను ఒకటి. ఈ సంస్థ బి. టెక్, ఎమ్ టెక్, పి హెచ్. డి. డిగ్రీలకు విద్యార్థులను తర్ఫీదు చేస్తుంది. పూవాయ్‌లోని యునెస్కో బృంద అధిపతి ఆచార్య తిని ఎఫ్. చైకోవిస్కీ కొన్నాళ్ళకిందట న్యూఢిల్లీలో పైసంస్థనుగురించి మాట్లాడుతూ ఆ సంస్థలో 20మంది సోవియట్ నిపుణులున్నారని వారు భారతీయ విద్యార్థులకు శిక్షణనిస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం ఆ సంస్థలో 1600 మంది అండర్ గ్రాడ్యుయేట్లు, 800 మంది పోస్టు గ్రాడ్యుయేట్లు అందులో 50మంది పరిశోధనచేసే విద్యార్థులు శిక్షణపొందుతున్నారు.

శ్రీ బాలకృష్ణమీనన్

గొప్పమైన సహాయం

సోవియట్ నిపుణులు తమ అనుభవాన్ని సాంకేతిక విజ్ఞానాన్ని భారతీయులకు అందజేస్తున్నది యీ ఒక్కచోటనే కాదు. భారత-సోవియట్ సహకారం క్రింద నెలకొల్పబడుతున్న పథకాలన్నిటిలోనూ సోవియట్ నిపుణులు ఎలాటి మీనహాయింపులూ లేకుండా తమఅనుభవాన్ని భారతీయ మిత్రులకు పంచిపెడుతున్నారు సోవియట్ యూనియన్‌లోని ఇనుము, ఉక్కుకర్మాగారాలలో తర్ఫీదు ఇవ్వబడిన 700మంది భారతీయ సాంకేతిక నిపుణులుగాక, థిలాయ్ ఇంజినీరింగ్ సంస్థలో 150లకు పైగా భారతీయ సాంకేతికనిపుణులకు శిక్షణ నిచ్చారు. వీరందరూగాక థిలాయ్‌లో నిర్మాణ స్థలాలలో అనేకవేలమంది కార్మికులకు తర్ఫీదుఇచ్చారు. సోవియట్ నిపుణుల సహాయంతో థిలాయ్‌ఉక్కుకర్మాగారములో నెలకొల్పబడిన యంత్రరూపకల్పన సంస్థలోని భారతీయ యంత్రరూపకల్పనావేత్తలు ఆ కర్మాగారానికి కావలసిన 6వ పెట్లుకు కొలిమికి డిజైనును నిర్మాణానికి సంబంధించిన పథకాలను స్వయంగానే తయారుచేసుకున్నారు.

రాంచీలోని భారీ ఇంజనీరింగు కార్పొరేషన్‌లో భారతీయ ఇంజనీర్లకూ, సాంకేతిక నిపుణులకూ ఇవ్వబడుతున్న అవకాశాలు కూడా అంతే ముఖ్యమైనవి. దానికోసం నిర్ణయించిన సమగ్ర శిక్షణా కార్యక్రమాన్ని అనుసరించి 650మంది భారతీయ ఇంజనీర్లకూ, సాంకేతికనిపుణులకు పారిశ్రామిక ఉత్పత్తిలోనూ యంత్రరూపకల్పకలోను సోవియటు దేశంలో తర్ఫీదు ఇవ్వబడుతుంది, రాంచీలోని భారీ యంత్రనిర్మాణ పరిశ్రమకోసము దాదాపు 270 మంది భారతీయ సాంకేతిక నిపుణులకు సోవియట్ యంత్రాగారాలలో తర్ఫీదు ఇవ్వబడుతుంది. ఇవన్నీగాక, రాంచీలోని కేంద్రటయింగ్ సంస్థలో చాలామంది సాంకేతిక నిపుణులకు శిక్షణ ఇవ్వబడుతుంది. ఆ సంస్థలో 6 గురు సోవియట్ నిపుణులు పనిచేస్తున్నారు వివిధ ఫ్యాక్టరీలలో రోజువారీ పని పూర్తిఅయిన తరువాత సోవియట్ నిపుణులు సాంకేతిక విషయాలపై పాఠాలుచెపుతారు. హరిద్వార్‌లోని ఇంజనీరి గుపరిశ్రమ ఎలక్ట్రికల్ ఇంజనీరింగులో అత్యంత ఆధునిక మైంది. అక్కడ టర్బయినులను ఎలక్ట్రిక్ జనరేటర్లను, ఎలక్ట్రిక్‌మోటర్లను రూపకల్పనచేయడంలో మన వారికి శిక్షణఇవ్వబడుతోంది. ఈ పరిశ్రమకు ఒక సాంకేతిక విద్యాలయము వుంది. అందులో సోవియట్ నిపుణులు ఇంజనీర్లకు తరగతులు నడుపుతున్నారు, ఉన్నత సాంకేతికవిద్య నభ్యసించడము కోసం 280 మంది భారతీయ ఇంజనీర్లు, 65 మంది నిపుణులైన కార్మికులు సోవియట్ యూనియన్‌కు పంపబడతారు. వారిలో 145మంది అప్పుడే వెళ్ళారు. దుర్గాపూర్‌లోని బొగ్గుగని తవ్వకపుయంత్రాల కర్మాగారానికివెందిన డిజైనిగు శాఖను 108 మంది ఇంజనీర్లు 100 మంది సాంకేతిక నిపుణులూ నిర్వహిస్తున్నారు సోవియట్ యూనియన్‌లో తర్ఫీదు పొందిన యంత్ర రూపకల్పన ఇంజనీర్లు అక్కడ పనిచేస్తున్నారు. సోవియట్ నిపుణులు వారికి సలహాలిస్తున్నారు.

సోవియట్ యూనియన్‌లోనూ. మనదేశంలోనూ, సోవియట్ చమురు సాంకేతికనిపుణులుయిచ్చిన తర్ఫీదుఫలితంగా, ఈనాడు మనసాంకేతికసిబ్బందే ఇతరులసహాయము అవసరంలేకుండా చమురు పరిశుద్ధి కర్మాగారాన్ని నిర్వహించగలదు. సోవియట్ సహాయముతో భారతదేశంలో నెలకొల్పబడిన చమురు పరిశుద్ధి కర్మాగారాలలో పని చేస్తున్న భారతీయ సిబ్బందిసోవియట్ యూనియన్‌లోని బాకూ, బ్రాస్నొడార్ మొదలైన నూనె పరిశ్రమలలోనూ, డెబ్రేడున్, కాంబే, అంక్లేశ్వర్‌లలోని శిక్షణా కేంద్రాలలోనూ తర్ఫీదుపొందారు. బరౌనీ చమురు పరిశుద్ధి కర్మాగారంలోని భారతీయ ఇంజనీర్లు సాంకేతికనిపుణులు చాలా విలువైన అనుభవాన్ని సంపాదించారు. ఆ కర్మాగారంలోని యూనిట్లన్నిటినీ వారే స్వయంగా నడుపుతున్నప్పుడు చిక్కులు వచ్చినప్పుడుమాత్రమే సోవియట్ నిపుణులు వారికి సహాయము చేస్తున్నారు.

అత్యంత అనుభవంగలవారు

భారతదేశంలో వివిధప్రాంతాలలో సోవియట్ ఆర్థిక, సాంకేతిక సహకారముతో నెలకొల్పబడుతూన్న విద్యుదుత్పత్తి కేంద్రాల కోసం వందలాది భారతీయులు విద్యుత్ కేంద్రాలను నిర్మించడంలోనూ, నెలకొల్పడంలోను వాటిని పనిచేయించడంలోనూ విలువయిన తర్ఫీదును పొందారనేది కూడా గమనించవలసి విషయం. సోవియట్ నిపుణులు పంచిపెట్టే సాంకేతిక పరిజ్ఞానముతో ప్రస్తుతం భారతదేశములో 9 ఉష్ణజలవిద్యుత్కేంద్రాలు నెలకొల్పబడుతున్నాయి. ఒక్క నైవేలిలోనే 4 వందలమంది భారతీయ నిపుణులకు శిక్షణ యివ్వబడింది. సోవియట్ యూనియన్‌లోని పెద్ద ఉష్ణ విద్యుత్కేంద్రాలలో చాలామంది భారతీయ ఇంజనీర్లు తర్ఫీదు పొందారు. సోవియట్ నిపుణులవద్దనుండి పొందిన తర్ఫీదు, అనుభవాల ఫలితంగా భారతీయ ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు భారతీయవిద్యుత్ పరిశ్రమలోని వారందరికీంటే అత్యంత అనుభవంగల వారుగా తయారయినారు. వారు అత్యల్ప కాలములోనే విద్యుత్ ఉత్పాదన కేంద్రాలను నెలకొల్పగలుగుతున్నారు. వాటిని విజయవంతముగా నడుపుతున్నారు.

నీంతటక్ రసాయనిక మందులను, యాంటిబయాటిక్ మందులను, ఓషధులనుంచి మందులను తయారు చేయడములోనూ, శస్త్ర పరికరాలను తయారు చేయడంలోనూ మన యువకులు సోవియట్ నిపుణులవద్దనుండి పొందిన తర్ఫీదు కూడా ముఖ్యమయినదే. సోవియట్ యూనియన్‌లో చాలామంది భారతీయులు తర్ఫీదు పొందివచ్చారు. వారుప్రస్తుతం హృషీకేశ్‌లోని యాంటిబయాటిక్ మందుల ఫ్యాక్టరీలో పనిచేస్తున్నారు. హైదరాబాదులో నిర్మింపబడుతున్న నీంతటక్ మందుల ఫ్యాక్టరీకి 250 మంది ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులతో సహా 2200 మందిపని వారుకావలసిఉంటుంది వారిప్పుడు సోవియట్ యూనియన్‌లో తర్ఫీదు పొందుతున్నారు. అది పూర్తి అయిన తరువాతవచ్చి హైదరాబాదు ఫ్యాక్టరీలో పనిచేస్తారు. మదర్సులో నిర్మింపబడుతున్న శస్త్ర పరికరాల ఫ్యాక్టరీలో పనిచేయడానికి 2 రెండు భారతీయ సాంకేతికబృందాలు సోవియట్ యూనియన్‌లో శిక్షణ పొందుతున్నాయి. వీటి ఫలితముగా భారతదేశంలో మూడుమందులఫ్యాక్టరీలూ కూడ శిక్షణా కేంద్రాలుగా తయారవుతున్నాయి.

సూరత్‌ఘడ్, జత్సర్ ప్రభుత్వ వ్యవసాయ కేంద్రాలకు సోవియట్ యూనియన్ సప్లయి చేసిన అత్యంత ఆధునికమైన వ్యవసాయ యంత్రాలను, నడపడంకోసం వందలాదిభారతీయులకుసోవియటు యూనియన్‌లో శిక్షణ యివ్వబడింది. సోవియటు ఇంజనీర్లు వారికి ఆ యంత్రాలను ఎలా నడపాలో నూతమేగాక వాటికు భద్రపరచుకోవడం, మరమ్మతులు చేసుకోడము కూడానేర్పారు. ఈనాడు ట్రాక్టర్లను బుల్‌డోజర్లను, ఇతర వ్యవసాయ యంత్రాలను పరికరాలకు మరమ్మతు చేయగలిగిన సాంకేతిక నిపుణులు భారతదేశానికి కొన్ని వందలమంది వున్నారు ఒక్కసూరత్‌గడ్‌లోనే 200 మంది శిక్షణ లైనవారు పనిచేస్తున్నారు.

ఆ విధంగా భారతదేశానికి సోవియటుయూనియన్ ఇస్తూన్న సాంకేతిక సహకారాన్ని జాగ్రత్తగా పరిశీలించినట్లయితే సాంకేతిక శాస్త్ర విజ్ఞానంలో భారతీయసిబ్బందికి అదొక నిజమైన బ్రెయినింగ్ స్కూలులాగ వుందదాం ఫలితంగామనవారు పెద్దపెద్ద సాంకేతిక సమస్యలను స్వతంత్రముగా, పరిష్కరించడమేగాక మన జాతీయ ఆర్థిక వ్యవస్థను విజయవంతముగా అభివృద్ధిచేస్తున్నారు.



పైరు ఏవుగా పెరగాలంటే నేను బాగా దున్నాలి.

సస్యసంరక్షణ

సస్యములు నష్టపోవడానికి, పంటలు దెబ్బతినడానికి, అడవులు, కనుమలు మొదలయినవి పాడయి పోవడానికి కీటకములు, విషక్రిములు ద్వారా వ్యాప్తిచేందే తెగుళ్ళు, చీడలు చిన్న చిన్న పురుగులు, పక్షులు, కోతులు, అడవిరున్నలు, అడవిపందులు, పండ్లు తినే గబ్బిలాలు, ఎలుకలు చాలా భాగం కారణం. అంతేకాక, కలుపు మొక్కలు నేరుగా మొక్కలను నాశనం చేయకపోయినా పంటలు తగ్గిపోవడానికి కారణమౌతున్నాయి. వీటి ద్వారా విత్తనము చల్లినవెంటనే నష్టం ప్రారంభమై పంటపెరిగి, కోసిన తరువాత దానిని నిలువచేసే ఘట్టం వరకూ ఈనష్టం కొనసాగుతూనే ఉంటుంది.

అనాదిగా కొద్దిగా తేడాఉన్నా మొత్తమీద అనేక రకాల చీడలు, తెగుళ్ళవలన కలుపు మొక్కల వలన మనపంటలకు నూటికి 10 నుండి 20 వంతుల నష్టంసంభవిస్తుంది. ఒక్కొక్క సమయములో మొత్తపంట అంతా తుడిచిపెట్టుకొని పోవచ్చును. సరియైన లెక్కలు మనకు లభించక పోయినా ఈ చీడలు, తెగుళ్ళు, కలుపుమొక్కల ద్వారా మనకు ప్రతిసంవత్సరమూ వెయ్యికోట్ల రూపాయలు నష్టం అవుతున్నాయని అంచనా వేయబడింది.

పంటలశత్రువులయిన వీటిని మనం నిర్మూలించలేకపోతే అధికాహారోత్పత్తికి మనం చేస్తూన్న ప్రయత్నాలన్నీ వ్యర్థమే కాగలవు ఈ నష్టాన్ని కలిగించే కీటకములు మొదలయిన వాటి జీవితచరిత్రను వాటి పరిణామాలను సరిగా అవగాహన చేసుకొన్నప్పుడే అదివ్యాప్తిచెందకుండా అరికట్టగలుగుతాము ఈ వివరాలను తెలుసుకొనడానికి సుమారు 50 సంవత్సరాలక్రితం పరిశోధనలను ప్రారంభించారు. ఈవిషయములో భారతవ్యవసాయ పరిశోధనాపరిషత్తువారువహించిన పాత్ర అతిముఖ్యమైనది. అనేక పరిశోధనా పథకాలను ఈ పరిషత్తువారు ప్రారంభించడమే కాకుండా అనేక పరిశోధనా సంస్థలను ప్రోత్సహించుతున్నారు.

పంటల శత్రువులను నిర్మూలించడానికి అనేక పద్ధతులను అవలంబిస్తున్నారు. యంత్రసహాయం ద్వారాను, అవలంబించే వ్యవసాయ పద్ధతుల ద్వారాను చట్టాల ద్వారాను, రసాయనిక ఔషధాలను వాడటము ద్వారాను సస్య సంరక్షణకు అనేక చర్యలు తీసుకొనబడుతున్నాయి. వీటిలో రసాయనిక ఔషధాలద్వారా సస్య సంరక్షణ అతి ముఖ్యమైనది. ఈపద్ధతి ద్వారా తక్కువ ఖర్చుతో త్వరితముగా నిశ్చితముగా ఫలితాలను పొందగలుగుతున్నాము. తక్కిన పద్ధతుల ద్వారా ఫలితాలను పొందడానికి చాలా కాలం పట్టవచ్చును. అయితే, క్రిమినాశక ఔషధాలను వాడటము వలన రెండు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. మొదటిది, మొక్కలపైన, ధాన్యముపైన చల్లినమందుకు సంబంధించిన విషపదార్థము చేరుట; రెండవది ఈఔషధములకు లొంగని కొత్త జాతి కీటకములు, పురుగులు ఉద్భవించుట ఆదుచేతనే ఈ క్రిమినాశక ఔషధాలను వాడేటప్పుడు, ముఖ్యముగా విషపూరితమైన మందులను వాడేటప్పుడు యెంతో ప్రద్ధ తీసుకోవాలి.

పంటల శత్రువులను నిర్మూలించడములో సరియైన పద్ధతిలో వ్యవసాయము చేయడం అతిముఖ్యమైన ఆయుధము వంటిది. పంటలను రక్షించడానికి క్రిమినాశక ఔషధాలు అదనపు ఆయుధాల వంటివి మాత్రమే భూమిని సరిగా తయారు చేయడం, ఏ సమయానికి ఎతనీరు అవసరమో ఆ విధముగా నీటిపారుదల సౌకర్యాలను కలుగజేయడం, తగిన పాళ్ళలో మొక్కలకు ఆహారాన్ని సరఫరాచేయడం, మేలురకపు విత్తనాలను అవసరతప్పకుండా చల్లడం, శాస్త్రీయమైన వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా బలమైన మొక్కలు తయారయి శత్రువుల బారినుండి రక్షించుకొనగలవు. సస్య శాస్త్రజ్ఞుల సహాయముతో విత్తనములను వృద్ధి చేసే నిపుణులు, తప్పు తెగులును అరికట్టగలిగిన గోధుమ రకాలను ఎర్రతెగులుకు లోనుకాని వరి రకాలను వాడిపోయే తెగులుకు లోనుగాని వరి రకాలను వాడిపోయే తెగులుకు లోనుకాని రకాలను ఎర్రతెగులుకు లోనుకాని వరి రకాలను ప్రత్తి రకాలను రూపొందించగలిగారు.

మనదేశములోని ఆధునిక పద్ధతులలో సస్య సంరక్షణపద్ధతులను ప్రవేశపెట్టినది 15 సంవత్సరాల క్రితం మాత్రమే. ఇప్పుడు దాదాపు అన్ని రాష్ట్రాలలోనూ శిక్షణపొందినవారితోను, పరికరాలతోను సస్య సంరక్షణ సంస్థలు నెలకొల్పబడినాయి. క్రిమినాశక ఔషధాలను, సస్య సంరక్షణ యంత్రాలను తయారుచేసే పరిశ్రమలు మన దేశములో స్థాపించబడినాయి. ప్రకాశ అనేకం నెలకొల్పబడుతున్నాయి. మనప కావసిన క్రిమినాశక ఔషధాలలో నూటికి 70 వంతులు మనదేశములోనే తయారవుతున్నాయి.

అదేవిధముగా వీటిని ఉపయోగించే పద్ధతిలో నడిపే యంత్రాలు కూడా స్థానికముగానే తయారవుతున్నాయి. ఈ క్రిమినాశక ఔషధాలను, యంత్రాలను మనకు కావలసిన వాటిని అన్నిటినీ తయారు చేసుకొనడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. అత్యవసర పరిస్థితులలోను, భారీయెత్తున సస్యసంరక్షణ చర్యలను తీసుకొనవలసి వచ్చినప్పుడు ఉపయోగకరముగా ఉండేటందుకు కేంద్ర ప్రభుత్వము వారు ఎనిమిది విమానాలతో కూడిన చిన్నవిభాగాన్ని నెలకొల్పారు ఇదికాక, ప్రయివేటు కంపెనీలకు చెందిన రెండు విమానాలున్నాయి. మొదట సస్య సంరక్షణకు ప్రభుత్వము సబ్సిడీ రూపములోను, ఋణాల రూపములోను ధనసహాయంచేశారు. కొన్ని చీడల, తెగుళ్ళ నివారణకు ఔషధాలను ఉచితముగా సరఫరా చేశారు. ఈ సౌకర్యాలు ఇప్పుడుకూడా కొనసాగుతున్నాయి.

దేశములో అనేక ప్రాంతాలలో వివిధ రకాల పంటలకు చీడలు, తెగుళ్ళు పట్టకుండా సస్యసంరక్షణ పద్ధతులను అవలంబిస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో క్రిమినాశక ఔషధాలను ఉపయోగించకుండా పత్తి, కూరగాయలు బంగాళాదుంపలు, మిరపకాయలు, పొగాకు,-వీటిని పండించడం కష్టమే. ఇక తేయాకు, కాఫీ పంటలకు వీటిని విధిగా ఉపయోగించితీరాలి. మన దేశపు దక్షిణ ప్రాంతములో అనేక మంది రైతులు వరిపంటకు వీటిని క్రమం తప్పకుండా ఉపయోగిస్తున్నారు. పండ్ల తోటలకు ఈ ఔషధాలను క్రమం తప్పకుండా వాడాలి. ద్రాక్ష పంటకు కనీసం ఎనిమిది పరాయములైనా ఈ మందులను చల్లవలసి ఉంటుంది. విత్తనాల ద్వారాను, భూమి ద్వారాను వ్యాప్తి చెందే తెగుళ్ళను అరికట్టడానికి అనేకమంది రైతులు విత్తనాలను ఈ మందులతో కలిపి చల్లుతున్నారు ఎక్కువ విస్తీర్ణములో ఈ మందులను వెంటనే చల్లవలసి వచ్చినప్పుడు విమానాల ద్వారా చల్లవచ్చును

ప్రభుత్వం కృషి ద్వారా మొదటి పంచవర్ష ప్రణాళిక ఆఖరు సంవత్సరం నాటికి 61 లక్షల ఎకరాల భూమిలోను, రెండవ పంచవర్ష ప్రణాళిక ఆఖరు సంవత్సరం నాటికి 160 లక్షల ఎకరాల భూమిలోను సస్య సంరక్షణ చర్యలు తీసుకోబడినాయి. మూడవ ప్రణాళిక ఆఖరు నాటికి 560 లక్షల ఎకరాల భూమి లక్ష్యముగా నిర్ణయించబడింది దీనిలో ఇంతవరకూ 280 లక్షల ఎకరాలలో సస్య సంరక్షణ చర్యలు తీసుకోబడినాయి ఇనిగాక, చేయాకు, కాఫీ, రబ్బరు, పోక, కొబ్బరి తోటలలోను, ఇతర పంటభూములలోను ప్రైవేటు కంపెనీలు మరియు రైతులు సస్య సంరక్షణ చర్యలను తీసుకొంటున్నారు.

ఆ రోజు కారోజు ఎక్కువగా క్రిమినాశక ఔషధాలను, యంత్రాలను ఎక్కువగా వాడుతున్నారంటే సస్య సంరక్షణకు రైతులు ఎంత శ్రద్ధ తీసుకొంటున్నారో తేట తెల్లమౌతుంది. రెండవ ప్రణాళిక ప్రారంభంలో 1.85 కోట్ల రూపాయల ఖరీదు చేసే 9,445 నాశకఔషధాలు. మూడవ ప్రణాళిక ప్రారంభములో 4.6 కోట్ల రూపాయలఖరీదుచేసే 37,000 టన్నుల క్రిమినాశకఔషధాలు, 1962 వ సంవత్సరములో 7.5 కోట్ల రూపాయలు ఖరీదుచేసే 45.9.5 టన్నుల క్రిమినాశక ఔషధాలు ఉపయోగించబడినాయి. మనుష్యులు చేతితో ఉపయోగించే యంత్రాలు ఉత్పత్తి శక్తి 5సంవత్సరాలలో 46,850 నుండి 162 350 కి పెరిగింది. అదేవిధముగా యంత్రశక్తితో నడిచేవాటిసంఖ్య గడిచిన 5 సంవత్సరాలలోను 200 నుండి 2 900 కి పెరిగింది.

ఇంతవరకూ మనం ఘనమైన విజయాలను సాధించినా ఇంకా చేయవలసినదిఎంతోఉంది. చీడలకూ, తెగుళ్ళకు లోను కాని పంటఅంటూలేదు. అందుచేత ఇప్పుడున్న 82కోట్ల ఎకరాల భూమిలోనూ ప్రతిఒక్కయకరం నేలలోనూ పంటలను సంరక్షించాలి. ప్రస్తుత ఆహారపరిస్థితులను బట్టిచూస్తే సస్యసంరక్షణ పథకాలు ఇతోధికముగా విస్తృతి చెందాలి. వ్యవసాయముతో బాటే సస్యసంరక్షణకూడా విధిగా రైతుతీసుకొనేచర్యగా పరిగణించాలి. అంతేకాని పంటకు చీడలు, తెగుళ్లు పట్టేవరకూ వూరుకొని ఆ తరువాత ఈ చర్యలను తీసుకొనడంవలన ప్రయోజనం ఉండదు.

మనకుఉండే వ్యవసాయానికి అనువైనభూమి పరిమితమైనది. అందుచేత ఆహారములో మనం స్వయం సమృద్ధిని సాధించాలంటే ప్రతిఎకరం భూమిలోనూ ఎక్కువపంట పండించాలి. ఈ విధముగా అధికోత్పత్తిని సాధించడానికి తీసుకోవలసిన ముఖ్య చర్యలలో పంటలను చీడలు, తెగుళ్ళనుండి, కలుపుమొక్కలనుండి కాపాడటం ఒకటి ఆధునికశాస్త్రీయ, సాంకేతిక పద్ధతులద్వారా పంటలకుశత్రువులైన వీటిని దరికి రానీయకుండా చేసేపద్ధతులు మనకి అందుబాటులో ఉన్నాయి. డి.డి.టి వంటి రసాయనిక పదార్థాలు మలేరియాను నిర్మూలించడానికి మనకు తోడ్పడినాయి. చీడలు, తెగుళ్ళు పట్టకుండా పంటలను సస్యములను కాపాడేరోజుకూడా అట్టే దూరంలోలేదు. ప్రతిరైతూశాస్త్రీయమైన పద్ధతులలో వ్యవసాయంచేస్తూ అదేసమయంలో సస్యసంరక్షణ పద్ధతులను అవలంబించినట్లయితే తప్పక అధికోత్పత్తిని సాధించగలుగుతాము. సస్యసంరక్షణ రైతులందరూ సమష్టిగా తీసుకొనవలసినచర్య, అదుచేత రైతులు, రైతుసంఘాలు సహకారపద్ధతిని ఇతోధికముగా పంటలను పండించడానికి తోడ్పడాలి. (ఎ.సి ఎ.ఆర్)

డాక్టర్: డి. బి. రెడ్డి

ప్రమాదకరంగాఉన్న సిలోన్ ఆర్థిక పరిస్థితి

పార్లమెంటరీ వర్గ సమావేశంలో ప్రధాని డడ్లీ సేనానాయకే వివరణ

కొలంబో, మే 21

సిలోన్‌లో ఆర్థిక పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉన్నదని ప్రధాని డడ్లీ సేనానాయకే నిన్న ప్రభుత్వ పార్లమెంటరీ వర్గ సమావేశం లో మాట్లాడుతూ తెలిపారు.

అవసర వస్తువుల దిగుమతికి కావలసిన విదేశీ మారక ద్రవ్యం కొరతగా ఉన్నదనీ, సిలోన్ సెంట్రల్ బ్యాంకు గవర్నరు ఈసందర్భంలో ప్రత్యేకచర్యలు చేయవలసి వచ్చిందని ఆయన అన్నారు.

ప్రస్తుత జీవన ప్రమాణాన్ని నిలబెట్టేదుకు భారీగా విదేశీ సహాయం అవసరమనీ, నూనె పరిహారం వివాదం దేశంలో లోపభూయిష్టమైన ద్రవ్య పరిస్థితివలన విదేశ సహాయం లభించడము లేదని ఆయన అన్నారు.

అంతర్జాతీయ ప్రద్రవ్యనిధి బృందము ఒకటి యిక్కడికి వచ్చిందనీ, త్వరలోనే ప్రపంచ బ్యాంకు బృందము కూడా సిలోన్‌కు వచ్చి విదేశీ సహాయాన్నిగురించి చర్చించగలదనీ డడ్లీ సేనానాయకే అన్నారు.

సరిహద్దు ఒప్పందంపై ఇండియా అధిక్షేపణకు చైనా తిరస్కృతి

హాంకాంగ్, మే 21

చైనా-పాకిస్తాన్ మధ్య ఇటీవల కుదిరిన సరిహద్దు ఒప్పందంపై ఇండియా అధిక్షేపణను చైనాతిరస్కరించినదని పెకింగ్ రేడియో నిన్న ప్రకటించింది.

పశ్చిమ బెంగాల్-తూర్పు పాకిస్తాన్ సరిహద్దు

1966 నాటికి గుర్తింపు పూర్తి చేయాలని సర్వేఅధికారులనిర్ణయం

కలకత్తా, మే 21

పశ్చిమ బెంగాల్-తూర్పుపాకిస్తాన్ సరిహద్దులలో గుర్తించకుండా నిలిపివేసిన 115 మైళ్ళ గుర్తింపునివిషయమై సత్వరచర్యలు తీసుకొని 1966 నాటికి ఈ గుర్తింపు పూర్తిచేయాలని ఇండో-పాకిస్తాన్ సర్వేఅధికారుల సభలో ఏకగ్రీవముగా నిర్ణయించారు. నేటితో ఈసభ 80 వ సమావేశం పూర్తయింది

వచ్చే పంటలకాలం తరువాత ఈపని ప్రారంభమవుతుంది,

జులై 16 న ఢాకాలో ఈసర్వే అధికారులు తిరిగి సమావేశమవుతారు.

చైనా సింకియాంగ్ రాష్ట్రానికి, సరిహద్దు ప్రాంతాలకు మధ్య సరిహద్దు గుర్తింపుపై ఈ ఒప్పందం కుదిరిందనీ ప్రస్తుతం దానిరక్షణ పాకిస్తాన్ అధీనములో ఉన్నదనీ ఈరేడియోలో ప్రకటించారు.

కాశ్మీరు సమస్య పరిష్కారమైన తరువాత సరిహద్దు సంభాషణలు తిరిగి ప్రారంభించవలసినదని ఈ ఒప్పందంలో నిర్ణయించుకున్నారు

కాశ్మీర్ సమస్యను ఇండియా-పాకిస్తాన్ సంబంధాలను క్లిష్టం చేసే దుకు చ

దుర్గాపూరులో కళ్ళద్దాల ఫ్యాక్టరీ

— కె. గోపాల కృష్ణన్

మన దేశములో వేలకొలది ప్రజలు కళ్ళద్దాలు వాడుతారు. కళ్ళద్దాలు చాలా సామాన్యమైన వైద్యముగా కనబడినప్పటికీ అవి ఎంతో సున్నితమైనవిగాను, ఏ మాత్రము లోపము లేనివిగాను ఉండాలి. మనము మామూలుగా కిటికీలకు, పటాలకు ఉపయోగించే అద్దాలు కంటికి పనికిరావు. కంటి అద్దాలకు కొన్ని ప్రత్యేక భౌతిక, రసాయనిక లక్షణాలుండాలి. అందులో గాలి బుడగలు ఏ మాత్రము ఉండకూడదు. ఎక్కడ ఎంత మందము ఉండాలో అది కొలత ప్రకారము ఖచ్చితముగా ఉండాలి. ప్రకాశవక్రీభవనము ఉండకూడదు.

ఇంతవరకు మన దేశము యీ కళ్ళద్దాలను విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటోంది, ప్రధానముగా బ్రిటను, ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీ, అమెరికా దేశాలనుంచి అవి మనకు వస్తున్నాయి. దానివల్ల విదేశీమారకము బోలెడంత నష్టమవుతోంది. వాటిని మన దేశములోనే తయారు చేసుకోడానికున్న అవకాశాలు మన ప్రభుత్వ దృష్టిని ఆకర్షించాయి. అందుకోసము 1960 దశాబ్దములో కొన్ని విదేశీ కంపెనీలతో సంప్రదించింది. కాని ఆ ప్రయత్నాలు ఫలించలేదు. వారు మన ప్రభుత్వాన్ని ఆ ప్రయత్నమునుంచి విరమింప చేయడానికి, లేదా లాభాలలో వారికి ఎక్కువ వాటాలు, ఎక్కువ వడ్డీలు తీసుకోడానికి ప్రయత్నించారు, నిర్మాణపు ఖర్చులుకూడ చాల ఎక్కువ అవుతాయని అంచనాలు ఇచ్చారు.

సోవియట్ నిపుణుల రాక

ఈ పరిస్థితులలో భారత ప్రభుత్వము సోవియట్ సహాయాన్ని కోరింది. సోవియట్ యూనియను అందుకు వెంటనే అంగీకరించింది. సోవియట్ దేశములో కళ్ళద్దాల పరిశ్రమను స్వయముగా చూసి రావడము కోసము ఒక భారత ప్రతినిధి వర్గం ఆదే నికి వెళ్ళింది. అతర్వాత 1956 డిసెంబరులో ఒక సోవియట్ ప్రతినిధి వర్గము భారత దేశానికి వచ్చింది.

సోవియట్ గ్లాస్ ఫ్యాక్టరీ చీఫ్ ఇంజనీరు స్తెపనోవ్ నాయకత్వాన వచ్చిన ఆ ప్రతినిధి వర్గము యీదేశములో ఆ పరిశ్రమకు కావలసిన ముడి పదార్థాలు, మనుష్యశక్తి మొదలైన వాటిని గురించి పరిశీలన జరిపింది, భారతదేశంలో కళ్ళద్దాల తయారీకి పనికివచ్చే ఇసుక, శిలా స్ఫటికము, డోలామైట్, కియనైట్, ఫ్లిట్‌క్లే మొదలైనవి సమృద్ధిగా లభిస్తాయనివారు తెలుసుకున్నారు భారతదేశములో దొరికే శిలాస్ఫటికములో ఇనుము ఇతర మలిన పదార్థాలు కూడా చాలా తక్కువగా ఉన్నాయని అందుచేత అది కళ్ళద్దాలను తయారు చేయడానికి బాగా ఉపయోగపడుతుందనికూడా వారు తెలుసుకున్నారు. కలకత్తాలోని సెంట్రల్ గ్లాస్, పింగాణీ పరిశోధక సంస్థలను బొంబాయి, కలకత్తా, కాశీ విశ్వవిద్యాలయాలనుకూడ వారు సందర్శించారు. ఆపరిశ్రమకు కావలసిన నిపుణులైన పని వారిని తర్ఫీదు చేయవచ్చునని అభిప్రాయ పడ్డారు.

కళ్ళద్దాల ఫ్యాక్టరీని నెలకొల్పవచ్చునని సిఫారసుచేస్తూ సోవియటు బృందము భారత ప్రభుత్వానికి ఒక ప్రాథమిక నివేదికను సమర్పించింది. భారత ప్రభుత్వము ఆ సిఫారసులను ఆమోదించింది. ఆ పథకానికి సంబంధించిన వివరాలను తయారు చేయడము కోసము సోవియటు నిపుణుల రెండవ బృందము 1958లో భారత దేశానికి వచ్చింది. ఆ నివేదికను తయారు చేయడములో తోడ్పడటము కోసం భారతీయ నిపుణుల బృందము ఒకటి ఆ సంవత్సరమే సోవియటు యూనియనుకు వెళ్ళింది. 1961 వాటికి ఆ నివేదిక సిద్ధమైంది. వివరాలను గురించి చర్చించడము కోసము సోవియటు యూనియను నుంచి ఒక నిపుణుల బృందము వచ్చింది. 1961 డిసెంబరులో భారత ప్రభుత్వము ఆ నివేదికను ఆమోదించింది. 1963 ఏప్రిల్ ఆ పథకాన్ని శాంక్షను చేసింది.

సాలుకి 300 టన్నులు

ఈ కళ్ళద్దాల ఫ్యాక్టరీ, దుర్గాపూరులో సోవియటు సహాయంతో నిర్మింపబడే బొగ్గు తవ్వకపు యంత్రాల ఫాక్టరికి ఎదురుగా 5 ఎకరాల స్థలములో నెలకొల్ప బడుతోంది. అది పూర్తిగా పనిచేయడం ఆరంభించేసరికి సాలుకి 300టన్నుల కళ్ళద్దాలను తయారు చేయగలిగి ఉంటుంది. అందులో 108 లక్షల కళ్ళద్దాలుంటాయి. ఆ ఫ్యాక్టరీలో వెయ్యి మందికిపైగా ఉద్యోగాలు దొరుకుతాయి. సాలీనా 1 కోటి రూపాయల విదేశీ మారకము పొదుపు అవుతుంది. ఆ ఫ్యాక్టరికి మొత్తము పెట్టుబడి 8 కోట్ల రూపాలు, 1.17కోట్ల రూపాయలు అంటే దాదాపు 40 శాతము సోవియటు యూనియను అప్పుగా ఇస్తుంది. సోవియటు యూనియను ఇచ్చే యీ అప్పు ఆదేశము నుంచి దిగుమతి చేసుకునే యంత్రాలు రూపములోనూ, సాంకేతిక సహాయ రూపములోనూ ఉంటుంది.

కొత్త డిజైను

ఆ ఫ్యాక్టరీ చిన్నదిగా ఉంటుందిగనుక అత్యంత నూతనమైన అధునికమైన యంత్రరూప కల్పన చేయడానికి సోవియటు యంత్ర రూప కల్పన వేత్తలు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. అందులో తయారయే కళ్ళద్దాలు నాణ్యమైనవిగా ఉంటాయి. అదే సమయములో చౌకగా కూడ ఉంటాయి. కళ్ళద్దాలను పోతపోసి వాటిని కావలసిన సైజులలోనూ రూపొందించే ఫ్యాక్టరీ ఉండే భవనమే అక్కడి కట్టడాలన్నింటిలోకి పెద్దదిగా ఉంటుంది. రెండవ బ్లాకులో గ్లాసును చార్జి చేస్తారు. దానికి కావలసిన పింగాణీ మూసలు వగైరాలను తయారుచేసే విభాగముకూడా ఈ బ్లాకులోనే ఉంటుంది. మూడవ బ్లాకులో రిపేరు, వడ్రంగిపని జరుగుతూ ఉంటాయి. ఆ ఫ్యాక్టరికి అనుబంధముగా ఒక లేబరేటరీ కూడా ఏర్పాటు చేయబడుతుంది. అవసరమైతే ఇంకా ఎక్కువ సరకును ఉత్పత్తి చేయడానికి వీలుగా దాన్ని విస్తృత మొనర్చడానికి కూడా డిజైనులో అవకాశము కల్పించబడింది.

ఈ కళ్ళద్దాల ఫ్యాక్టరీ నిర్మాణము చురుకుగా కొనసాగుతోంది. ఆ నిర్మాణపు పనిని మొదట భారీ ఇంజనీరింగు కార్పొరేషనుకు అప్పజెప్పారు. ఇప్పుడు ప్రభుత్వ సంస్థయిన జాతీయ యంత్ర పరికరాల కంపెనీ దాని ని నిర్వహిస్తోంది. సోవియటు యూనియను నుంచి యంత్రాలు అప్పుడే రావడము మొదలు పెట్టాయి. సమర్థులైన ఒక సోవియటు నిపుణుల బృందం అక్కడ జరిగే నిర్మాణాన్ని పరిశీలిస్తున్నారు. లెన్సు డిపార్టుమెంటులో సీనియర్ సాంకేతిక నిపుణులైన శ్రీ ఎం. కె, సేను గుప్త నాయకత్వాన ఏడుగురు భారతీయ సాంకేతిక నిపుణులు, తర్ఫీదు కోసము సోవియటు యూనియనుకు వెళ్ళారు. 10మందితో కూడిన రెండవ బృందముకూడా ఈ సంవత్సరంలోనే అక్కడికి వెడుతుంది. 1967 ఆరంభం నాటికి ఈఫ్యాక్టరీ ఉత్పత్తి మొదలు పెడుతుందని ఆశించబడుతోంది.

దుర్గాపూరులో నిర్మింపబడేదే భారత దేశములో మొట్ట మొదటి కళ్ళద్దాల ఫ్యాక్టరీ. మిత్రదేశమైన సోవియటు యూనియను సహాయ, సహకారాలతో భారత దేశములో నిర్మింపబడుతున్న అనేక పథకాలలో ఇది కూడా ఒకటి.

"ప్రతీ స్త్రీ కొన్ని కోళ్ళను పెంచితే కాలక్షేపంగానూ వుంటుంది, నాలుగు డబ్బులూ వస్తాయి" అంటుంది శ్రీమతి సులభా ఆప్టే.

కోళ్ళ పెంపకంలో శ్రద్ధ ముఖ్యం

"కోళ్ళ పెంపకంలో ముఖ్యమైనది శ్రద్ధ. అది వుంటేనే కోళ్ళ పెంపకం లాభదాయకం కాగలదు" అన్నది పూనాలోని "మై పౌల్ట్రీ ఫార్మ్" యజమానురాలయిన శ్రీమతి సులభాబాబూరావు ఆప్టే.

"చాల ఏళ్ళ క్రితం నేను ఆలోచించేదాన్ని ఆడువారు ఇంటిపట్టునే వుంటూ ఏదయినా నాలుగు డబ్బులు తెచ్చిపెట్టేదీ, కాలక్షేపంగా వుండేదీ అయిన వ్యాపకం ఏదయినా వుందా అని అవుడు తట్టింది. ఈ రెండు గుణాలూ కలది కోళ్ళపెంపకం అని" అంది శ్రీమతి ఆప్టే

మొదట విదేశీ పుస్తకాల నుండి కోళ్ళ పెంపకం మీద కొంత జ్ఞానం సంపాదించింది ఆమె, పది రూపాయలు పెట్టుబడిపెట్టి రెండు దేశవాళీ కోడిపెట్టలను కొన్నది, క్రమంగా ఆ రెండూ రెండు వందలయి, చివరకు రెండు వేలయింది. ఇంటివెనక వరండాలో మొదలయిన ఈ పరిశ్రమ నేడు ఆమె ఇంటినంటి ఎకరా విస్తీర్ణం మేరకు విస్తరించింది.

"చెప్పడం సులభంగా వుందిగాని ఈ పరిశ్రమ పెరగడం అంత సులభంగా జరగలేదు. కోళ్ళ గూళ్ళు కట్టాలంటే ఇనుమూ, సిమెంటూ దొరకవు. పనివాళ్ళ గొడవలు న్యాధులు వరదలు – అబ్బ ఎన్ని సమస్యలో! 1956 లోవయితే మూసీనది పొంగింది; నా రెండు వేల కోళ్ళనూ మింగింది."

ఇంకెవరయినా అయితే ఇంతటితో నిరుత్సాహపడి ఆ వృత్తి మానుకుని వుందురు. కాని సులభా ఆప్టే అంత సులభంగా ఓటమి నంగీకరించే వ్యక్తి కాదు. రెండు మూడు ఏళ్ళలో మళ్ళీ ఆమె కోళ్ళను పెంచ నారంభించింది. ఇప్పుడామె ఇంటి ముందు "మై పౌల్ట్రీ ఫార్మ్" అన్న బోర్డు గర్వంగా వ్రేలాడుతుంది.

కోళ్ళ పెంపకాన్ని లాభదాయకమైన వ్యాపకంగా స్వీకరించి శ్రీమతి ఆప్టే – ఈ వృత్తినవలంబించే వారికి చెప్పదలచుకున్నవి కొన్ని వున్నాయి. "మీ వృత్తిపట్ల మంచి శ్రద్ధ గలిగివుండడం మొదటి అంశం. కూలివారిమీద పూర్తిగా ఆధారపడితే మీ వ్యాపారం సాగినట్టే! నేను రోజుకు 10, 12 గంటలు కోళ్ళ ఆలనపాలనకు వినియోగిస్తాను. ఎవరయినా ఆ మాత్రం కాలం దానికి వినియోగించక తప్పదు.

"హైపోతే వైట్ లెగారన్సూ రోడ్ ఐలండు రెడ్సూ పెంచడం మంచిది. ఈ రెండుజాతుల కోళ్ళూ కలిసి వాదగ్గర వెయ్యిదాకా వున్నాయి. కోళ్ళన్నిటికీ రానిఖెట్ (కొక్కిడి) తెగులు రాకుండా "వేక్సినేషన్" వేయించడం చాల ముఖ్యం. "డీప్ లిట్టర్" విధానాన్ని అనుసరించి కోళ్ళ శాలల నేల మీద తుక్కు వగయిరా వేసి మెతగా చేయడంవలన పనిమనుష్యుల అవసరం తగ్గిపోతుంది. "ఫీడింగు హాపర్" అనే ఆ సాధనం వలన కోళ్ళకు ఆహారం అందించడం సులభమైంది.

"ఒక రోజు వయసుగల కోడిపిల్లల నమ్మితే బాగా డబ్బు గిడుతుంది. నా వద్ద నాలుగు "ఇంక్యుబేటర్స్" వున్నాయి. అవి ఒక్కొక్కటీ వెయ్యిగ్రుడ్లను పొదగగలదు. ప్రతినెలా 1500 నుండి 2000 దాక (ఒకరోజు వయసుగల) కోడిపిల్లల్ని అమ్ముతాను. వాటిని "పేక్" చేసి బయటికి పంపడంకన్నా ఇవి కావలసినవారు నా 'ఫార్మ్'కు వచ్చి కొనుక్కుపోవడమే మంచిదన్పిస్తుంది నాకు. ఎందుకంటే కొనదలచుకున్న వాళ్ళే ఇక్కడకువచ్చే వాళ్ళకు వచ్చిన కోడిపిల్లల్ని ఎన్నుకొన వచ్చును; వాటిని పెంచే విషయంమీద అడిగి తెలుసుకొన వచ్చును."

తమంతట తామే పొదిగించుకోలే వాళ్ళకు ఆమె గ్రుడ్లనే అమ్ముతుంది స్థానికంగా మార్కెటుకు – గ్రుడ్లను పెట్టబోయే కోళ్ళనూ, ఆహారంగా తినడానికి కోడిపిల్లలను (బాయిలర్లను) – తగిన వసతులు లేక ఆమె పెంచడం లేదు.

తన కోళ్ళనుండి 60, 65 శాతం చొప్పున గ్రుడ్లు లభిస్తున్నాయని, అదేమంత తక్కువ కాదనీ అన్నది శ్రీమతి ఆప్టే కోళ్ళకు ఆహారం ఎవరికి వారు వయారు చేయడం కన్న బజారునుండి 'రెడీ మేడ్' ఆహారం కొంటే 1 శ్రమ తగ్గుతుంది, 2 సత్ఫలితాలు కన్పిస్తాయి – అన్నది ఆమె ఉద్దేశం "చిన్నకోడిపిల్ల లుండగల" 'బ్రూడర్ల' స్వయంగా తయారు చేయడంమంది. కృత్రిమపు 'బ్రూడర్లు' కొంటే వాటిని అతి శుభ్రంగా వుంచడం కష్టం. అందువలన కోడిపిల్లలు చనిపోతాయి అంది ఆమె.

కోడిపిల్లల నెప్పుడూ వెయ్యి కళ్ళతో గమనిస్తూ వుంటే అవి ఎందుకు చనిపోతాయో తెలుసుంది అది తెలిసే నివారణ చర్యలు తీసుకుని కోడిపిల్లలు చావకుండా కాపాడుకో వచ్చును"అని శ్రీమతి సులభా ఆప్టే సలహా ఇచ్చింది.

"ఇంతకు శ్రద్ధ వహించి పూనుకుంటే కోళ్ళ పెంపకం లాభదాయకమైన వృత్తే నంటారు?" అని అడిగితే ఆమె నవ్వి ఇట్లా అంది "ఆహా లాభదాయకమైన వృత్తేకాని మీ శ్రద్ధ ననుసరించి లాభం మారుతుంది".

.....

రోడ్డు రవాణా సర్వీసు పథకాలు

అభ్యంతరాల విచారణ

హైదరాబాదు, మే 21

జూన్ 5, 6, 7 తేదీలలో ఉ॥ 11-30 గంటలకు సచివాలయ భవనాల్లోని కమిటీ హాలులో కార్మిక, రవాణా శాఖా మంత్రి పైన పేర్కొన్న అభ్యంతరాల విచారణ జరుపుతారని రోడ్డు రవాణా సర్వీసు పథకాలకు సంబంధించిన వాటిపై ప్రభుత్వానికి అభ్యంతరపు దరఖాస్తులు దాఖలు చేసుకున్న వారిందరికి తెలియపర్చడమౌతున్నది.

అభ్యంతరాలను లేవనెత్తిన వారు వ్యక్తిగతంగాగాని, తమ అధికార ప్రతినిధులను పంపించిగాని తాము వ్యక్తం చేయదలచిన అంశాలను గూర్చి మంత్రిగారికి వినిపించుకునే అవకాశం ఇవ్వబడుతుంది. ఆ విధంగా హాజరుకాలేనట్టయితే యీ విషయమై వ్రాతపూర్వకంగా పంపించిన అంశాలు తప్ప వేరే అంశాలు విన్నవించుకోవలసినవి లేవని భావించి, తదనుగుణంగా చర్య తీసుకోవడం జరుగుతుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ అభ్యంతరాలను విచారించడాన్ని వాయిదా వేయడం జరుగదు.

"నల్లబంగారం"

చమురును తరచు "నల్లబంగారము" అంటూ ఉంటారు, ఆ పేరు దానికున్నవిలువను తెలియజేసుతుంది. పారిశ్రామికముగా అభివృద్ధి అయిన దేశాల ఆర్థిక వ్యవస్థలలో దానికున్న ప్రాధాన్యతను తెలియ జేసుతుంది.

భారత దేశములో చమురును తవ్వితీయడమనేది ఏ విధముగానూ తేలిక అయిన పనికాదు. బ్రిటిషు, అమెరికను చమురు కంపెనీలు, సమీప ప్రాచ్యములో తమ క్రింద ఉన్న నూనె గనులనుంచి చౌక ధరలకు చమురును తెచ్చి ఇక్కడ దింపుతున్నారు భారతదేశములోనే చమురు క్షేత్రాల కోసము అన్వేషణలు జరపడము వారికి ఇష్టము లేదు. ఈ విషయమై భారత ప్రభుత్వము పదే పదే వారికి అభ్యర్థనలు చేసిది కాని ప్రతిసారీ కూడా, పశ్చిమ దేశాల నిపుణులు ఏవో కొన్ని "అన్వేషణలు" జరిపి, "భారత దేశంలో చమురు దొరకదు" అని ప్రకటించుతూ వచ్చారు పూర్వం భారత దేశానికి చమురు విషయంలో సలహాదారుగావున్న హెన్రీ కార్టరురే ఇలా అన్నారు: "భారతదేశములో జరిపిన భూగర్భ పరిశోధనలు, యీదేశంలో ఎక్కువ చమురును తవ్వితీయడం అసాధ్యమని తెల్పుతున్నాయి" ఇతర దేశాలనుండి చమురును దిగుమతిచేసుకోవడము కోసం భారతదేశం ఏటానూరుకోట్ల రూపాయలను ఖర్చుచేస్తూనేవుంది.

చరిత్రాత్మక దినం

సోవియట్ నిపుణులు వచ్చి కాంబేలోనూ, అంక్లేశ్వర్‌లోనూ చమురు నిక్షేపాలనుకనుగొనడంతో భారత దేశంలో చమురు దొరకదనేకట్టుకథ పటాపంచలుఅయింది. ఇక్కడ చమురుసమృద్ధిగావున్నట్టు రుజువైంది. సోవియట్ సాంకేతిక సహాయంతో ఆచమురును పైకి తీసేపని ప్రారంభమైంది. 1962లో అంక్లేశ్వర్‌నుంచి తొలి చమురు సప్లయి బొంబాయికి పంపబడింది. ఆ సందర్భంలో, అప్పటి చమురు వ్యవహారాలమంత్రి అయిన శ్రీ కె. డి. మాలవ్యా. అది భారతదేశ చరిత్రలో ఒక ముఖ్యమైన దినమని ప్రకటించారు.

చమురు ఖనిజ వాయువు కమీషన్ ప్రధాన కార్యాలయంవున్న డెహ్రాడూన్‌ను సందర్శించినప్పుడు ఆ కమిషన్‌లో ప్రముఖ చమురు నిపుణులైన ఇందర్‌జిత్ సింగ్ ఇలా అన్నారు: "మన దేశంలో దొరకే చమురు, మనదేశపు పురోగమనానికి ఒక ముఖ్యమైన పోత్సాహక శక్తిగా కుండా, దిగుమతులను తగ్గించుకోడానికి, నూనె పరిశ్రమలో జాతీయ సాంకేతిక సిబ్బందిని ఎక్కువ చేసుకోడానికి కూడా అవకాశాన్ని కల్పించింది. భవిష్యత్తులో మనకు కావలసినంత చమురు మన దేశ లోనే లభిస్తుందని అనుకుంటున్నారు. ఈరంగంలో సోవియట్ సహకారం ఎంతో అవసరం"

ఈభారతీయ భూగర్భ ఇంజనీరు చెప్పిన జోస్యం నిజమవుతోంది. గత కొలది సంవత్సరాలలోనూ భారత దేశంలో నూనె వాడకం నాలుగు రెట్లు పెరిగింది, అదిప్పుడు సాలుకి 80 లక్షల టన్నులు. 3వ పంచవర్ష ప్రణాళిక కాలం అంతమయ్యేసరికి అది 120–140 లక్షల టన్నులు అవుతుంది. దీనిలో ఎక్కువభాగము భారతదేశంలోని వనరులనుంచే లభిస్తుంది. సోవియట్ యూనియన్ భారతదేశానికి నూనె నిక్షేపాలను అన్వేషించడంలోనేగాక, దానిని తవ్వితీయడములోనూ, సిబ్బందిని తర్ఫీదు చేయడములోనూ కూడా సాంకేతిక సహాయాన్ని పోంది, బరౌనీ చమురు పరిశుద్ధికర్మాగారపు మొదటి విభాగము ఇటీవలనే పూర్తి అయింది. ఆసందర్భములో సందేశం పంపుతూ భారత రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ ఇలాఅన్నారు. "సోవియట్ యూనియన్ సహాయముతో యీచమురు పరిశుద్ధికర్మాగారాన్ని నెలకొల్పడమనేది చిరస్మరణీయమవుతున్న భారత–సోవియట్ సహకారానికి నిదర్శనం. మన దేశపు ఆర్థికాభివృద్ధిలో అదొక ముందడుగు."

సార్థకమైన భారత సోవియట్ సహకారం

ఇటీవలి వార్తలనుబట్టి, భారత–సోవియట్ సహకారం ఎంత సార్థకమవుతోందో గ్రహించవచ్చు. బరౌనీ చమురు పరిశుద్ధి కర్మాగారపు ఉత్పత్తి శక్తిని 30 లక్షల టన్నులకు పెంచడంకోసం భారత–సోవియట్ దేశాలమధ్య ఒడంబడిక చేసుకోబడింది. కొయలీలో మరొక చమురు పరిశుద్ధి కర్మాగారపు నిర్మాణం జోరుగా సాగుతోంది. 12వ చమురు ఖనిజ వాయువు నిక్షేపం గుజరాత్‌లోకనుగొనబడింది సోవియట్ సహాయముతో భారత దేశంలో కనుగొనబడిన చమురు నిక్షేపాలన్నింటిలోకి ఇదే పెద్దది. భారతీయ సాంకేతిక సిబ్బందిని తర్ఫీదు చేయకపోతే ఇవన్నీ సాధ్యమయి వుండేవి కావు.

"భారతీయ సాంకేతికసిబ్బందిని తర్ఫీదు చేయడంలో చాలా పశ్చిమ దేశాలంకంటే సోవియట్ యూనియన్ మాకు ఎక్కువ సదుపాయాలను కలుగజేస్తోంది"అని శ్రీఇంద్రజిత్ సింగ్ డెహ్రాడూన్‌లో మాతో మాట్లాడినప్పుడు చెప్పారు."పశ్చిమ దేశాలకు శిక్షణ కోసం భారతీయులను పంపడమంటే ప్రయివేటు కంపెనీలకు మనుష్యులను పంపినట్టే వారు తమవ్యాపార రహస్యాలను మనకు చెప్పరు. వివరాలు, పనిలో కిటుకులు, రహస్యాలు భారతీయులకు తెలియకుండాకాపివుంచుతారు అన్నారాయన.

ఆక్లేశ్వర్ నుంచివెలువడిన తొలి "నల్లబంగారం" తరుణ భారత రిపబ్లిక్ యొక్క పారిశ్రామిక రక్షణాశాలలో ప్రవహించనారంభించింది. సోవియట్ సహాయముతో నెలకొల్ప బడిన చమురు పరిశ్రమ స్వతంత్ర భారతదేశాన్ని పారిశ్రామిక పరం చేయడములో ఒక ముఖ్యమైన అంశం

సుచోక్ .....

సెనెగల్ పైపోర్చుగల్ దురాక్రమణ

భద్రతా మండల నిరసన

ఐక్యరాజ్యసమితి, మే 21

సెనెగల్ ప్రాంతంలోకి పోర్చుగీస్ సైన్యాలు చొచ్చుకొని ప్రవేశించడాన్ని భద్రతా మండలి నేడు ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

సెనెగల్ జాతీయ సార్వభౌమత్వాన్ని, ప్రాంతీయసమగ్రతను రక్షించేందుకు అవసరమయిన చర్యలు తీసుకోవాలని ఈ తీర్మానంలో పోర్చుగీసు ప్రభుత్వాన్ని కోరారు.

బల్గేరియా, జోర్డాన్, మలేసియా లు ఈ తీర్మానాన్ని ప్రతిపాదించాయి. ఈ తీర్మానం పక్షపాతంగా ఉన్నందున ఆమోదయోగ్యం కాదని పోర్చుగీసు ప్రతినిధి అన్నాడు.

ఈతీర్మానాన్ని పోర్చుగల్ అమలు చేయకపోతే ఆఫ్రికా ఆమోదించలేదని సెనెగల్ ప్రతినిధి అన్నారు.

భారత్‌నుండి ఆగ్నేయ ఆశియాదేశాలకు రసాయన వస్తువుల ఎగుమతులు

1965-66 నుండి మూడురెట్లు పెరిగే సూచనలు

బొంబాయి, మే 21

ఆగ్నేయాసియా దేశాలకు భారత దేశంఎగుమతిచేసే మూలరసాయనాలు మందులు, సబ్బులు ఇంకా టాయిలెట్ సామానులు 1965–66 నుండి మూడింతలు పెరగవచ్చునని. వీటిద్వారాప్రతి యేటా మూడు కోట్ల రూపాయల ఆదాయం లభించవచ్చునని ఇటీవలే ఆ దేశాలను పర్యటించివచ్చిన రసాయన వస్తువుల వాణిజ్యబృందంవారు తెలుపుతున్నారు.

ఏప్రిల్–మేలో ఆరువారాల పాటు ఈ వాణిజ్య బృందం థాయిలాండ్, జపాన్, హాంగ్‌కాంగ్, మలేసియా, ఆస్ట్రేలియా, సింగపూర్ దేశాలను పర్యటించారు. అక్కడి వివిధ ఉత్పత్తిదారులతో దర్యాప్తు జరిపిన తరువాత వీరు మన దేశంనుండి మూడింతల అదిక మైన ఎగుమతులు జాగలవని అశిస్తున్నారు.

మనదేశం ఆ పై వస్తువుల ధరలలో పంపే విధానములో, ప్యాకేజి విషయములో సంతృప్తికరంగా పనిచేస్తే ఈ ఎగుమతులు ఇంకా పెరిగే సూచనలు ఉన్నాయని వీరు ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

ఆ పై దేశాలలో మన దేశ రసాయన, మందుల, టాయిలెట్ ఉత్పత్తులపై ఎంతో అభిమానముఉందని తమ పర్యటనలో స్పష్టంగా కనపడినవట. ఈదుగురుసభ్యుల ప్రతినిధివర్గనాయకుడు శ్రీ డి ఆర్, మొరార్జీ పత్రికా విలేఖరులతోచెప్పారు. ఒకఆస్ట్రేలియా నుండే 1.71 కోట్లరూపాయల విలువ చేసే సామగ్రి సరఫరాకోసం తమకు ఆదేశాలు అందినట్టు వీరు చెప్పారు.

ఆసక్తి కలిగించే ఆదాయాలు, వేతన విధానం

డాక్టరు మేల్కోటే ప్రశంస

లండన్, మే 21

"బ్రిటిష్ ప్రభుత్వ ఆదాయాలూ, వేతన విధానం చాలా ఆసక్తి కలిగించినది. ఉక్కు పరిశ్రమను జాతీయం చేయడానికి సంబంధించిన అనుకూల, వ్యతిరేక వాదాలను తెలుసుకున్నాను" అన్నారు భారత జాతీయ ట్రేడ్ యూనియను కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టరు జి.ఎస్. మేల్కోటే.

కామనువెల్తు వ్యవహారాలశాఖ కార్యాలయంలో నిన్న జరిగిన విందులో, పార్లమెంటు సభ్యుడు, భారతజాతీయ ట్రేడు యూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టరు జి. ఎస్. మేల్కోటే, భారత రైల్వే ఉద్యోగుల జాతీయ సమాఖ్య ఉపాధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ టి వి. ఆనందను, భారతీయ ఇంజనీరింగు పనివారు. జాతీయ సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ కాళీముఖర్జీ. ఉత్తర ప్రదేశ్ ఐ.ఎన్.టి.యు సి ప్రధాన కార్యదర్శి శ్రీ జగదీశ్ చంద్రదీక్షిత్ పాల్గొన్నారు.

బ్రిటిష్ ప్రభుత్వ ఆర్థిక విదానాన్ని బలపరచడానికి బ్రిటిష్ కార్మికులు చేస్తున్నకృషి ఈభారత కార్మిక నాయకులకు సంతోషం కలిగించింది.

శ్రీ ముఖర్జీ ఇట్లా చెప్పారు. "ప్రభుత్వ ఆర్థిక విధానాన్ని బలపరచడంలో కార్మిక నాయకులు చాలా ధయిర్యంగా వ్యవహరిస్తున్నారు. ఈఆర్థిక విధానం అమలు జరిగితే జాతీయ ఉత్పత్తి పెరగడానికి వీలుగా వేతనాల పెరుగుదలను నిలిపివేయవలసి రావచ్చు, కాబట్టి లికంగా వేతనాల పెరుగుదలను నిలిపివేసే పద్ధతికి అంగీకరించవలసినదిగా తమ తమ సంఘాలలోని సభ్యులను కోరడం కార్మిక నాయకులు చాలా ధయిర్యంగా చేసిన పని అనుకుంటున్నాను. దేశశ్రేయస్సు పట్ల నిజమైన శ్రద్ధ చూపిస్తున్నారు.

బ్రిటిష్ ట్రేడ్సు యూనియను కాంగ్రెసు స్కాలరుషిప్ సౌకర్యముతో శ్రీముఖర్జీ 1951లో బ్రిటనులో ఏడునెలలున్నారు. 'అప్పటి నుంచీ చాలా మార్పులు వచ్చినవి బ్రిటనులో' అన్నారు

ప్రతినిధివర్గము నాయకుడు డాక్టరు మేల్కోటే ఇట్లాచెప్పారు. భారతదేశంలో ఇప్పుడు పనిచేస్తున్నంత ఎక్కువమంది బ్రిటిష్ పౌరులు ఇదివరకెన్నడూ మాదేశములో పనిచేసి ఉండలేదు. అక్కడ వారి పని పూర్తిఅయి ఇక్కడికి తిరిగివచ్చేప్పటికి మాజీవిత విధానమూ, సమస్యలూ చక్కగా అవగతమవుతవి వారికి, మా ప్రజలనూ, మా నాయకులనూ ఇదివరకటికంటే ఎక్కువగా తెలుసుకోనడానికి చెలివిజను కార్యక్రమాలు కూడా సహాయపడినవి ఈదేశంలోని వారికి.

బ్రిటనులో తన అనుభవము చాలా సహాయకారికా భావిస్తున్నానన్నారు శ్రీ ఆనందను. ఇంకా ఇట్లా చెప్పారు పరిశ్రమలలో చాలా అనుభవము ఉన్నది బ్రిటనుకు. ఇప్పుడిప్పుడే పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్న భారతదేశానికి చాలా ప్రయోజనకారి కాగలదు బ్రిటను అనుభవము. వేల్స్‌లోని క్షేత్రాలలో చాలా మంది స్త్రీ పురుషులు పనిచేస్తున్నారు ఆ ప్రాజెక్టులను చూచాము కనుక వేల్స్‌లో పర్యటన ప్రత్యేక ప్రయోజనకారి కాగలదు మాకు.



హైదరాబాద్ - ఎ

ఆదివారం మే 23

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని; 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తనం, 7-30 అమరవాణి (విజయవాడ నుండి రిలే), 7-45 అంబాదాస్ అస్టే: ఖయాల్, 8-00 అం-వా, 8-15 లలితసంగీతం, 8-30 మరాఠీ శ్రోతలకు 9-00 బచ్చో: కేలియే, 9-30 కన్నడ శ్రోతలకు, 10-00 సర్గం, 11-00 ప్రసారసమాప్తి

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రాగవల్లి, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక్ సుగంసంగీత 2-10 ఉ-వా, 2-20 బాలవినోదము, 8-00 రెండు నాటికలు. 4-00 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 వస్తుతాంశము, 6-20 హైదరాబాదు బి వరె 7-00 తె. వా: 7-15 హైదరాబాద్ బి వరె, 7-30 నగరవాణి, 8-00 కిడారంగం, 8-15 చిత్రసీమ, 8-45 వజ్రాశికలు-రాష్ట్రదృక్పథము ప్రసంగం, 8-55 వస్తుతాంశం 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ప్రసంగం (ఉర్దూ), 9-40 శ్రోతలఉత్తరాలకు జవాబులు (ఉర్దూ). 9-45 నాటిక (ఉర్దూ), 10-15 అంబదాస్ అస్టే: ఖయాల్, 10-30 అం-వా. 10-35 ప్రసారసమాప్తి:

హైద్రాబాద్ - బి

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వరె, 7-45 ప్రసారసమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ. వరె. 8-30 ఎస్. సి. హెచ్. సత్యనారాయణ మారెళ్ళ శేషరావు: వయొలిన్ వి. ఎస్. లక్ష్మీనారాయణన్: మృదంగము, 9-30 ప్రసారసమాప్తి.

42 02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వరె. 2-10 వాద్యసంగీతం. 2-20 హైదరాబాదు ఎ వరె, 4-00 ప్రసారసమాప్తి.

60.12 మీ. (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వరె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 వాద్యగోష్ఠి, 8-

వర్ధమాన దేశాల సహాయానికి 19 కోట్ల పౌండ్లు

లండన్, మే 21

వర్ధమాన దేశాలకు ఇచ్చే సహాయాన్ని 1964లో పౌ 19,00,00,000 లకు పెంచినది బ్రిటన్. 1963లో ఈ పద్దున ఖర్చు పౌ 15,90,00,000లని బ్రిటన్ విదేశీఅభివృద్ధిశాఖ మంత్రిణి శ్రీమతిబార్బరాకాజిల్ నిన్నచెప్పారు.

వర్ధమాన దేశాలకు ఇప్పటికంటే ఎక్కువ సహాయము అందజేయవలసినదిగా సిఫార్సు చేయడానికి ఉద్దేశించిన పరిశీలన పూర్తి అయిందా? అని ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానముగా శ్రీమతి కాజిల్ ఇట్లా చెప్పారు.

"సహాయ కార్యక్రమము గురించి నేను జరిగిస్తున్న పరిశీలన త్వరలో పూర్తి అవుతుంది. నివేదికను ప్రచురిస్తాను; ఇప్పుడు చేయదగిన కార్యవిధానప్రకటనేమీ లేదు. 1963లో సహాయముగా పౌ 15,90,00,000 (రూ. 212 కోట్లు) ఇవ్వగా 1964లో యీ మొత్తము పౌ 19,00,00,000(రూ. 212 కోట్ల)కు పెరిగినది."

విజయవాడలో గాడ్పు వాన

విజయవాడ, మే 21

నిన్న మధ్య రాత్రి విజయవాడ పరిసరప్రాంతంలో తీవ్రమైన గాడ్పు వీచి వర్షం పడింది. ఈ గాడ్పువల్ల టెలిఫోన్ సంబంధాలన్నీ అస్తవ్యస్తమైనవి గత మూడు రోజుల నుండి ఇక్కడ ఎండ వేడిమి 111 నుండి 114 డిగ్రీలు ఉండెను. అట్టిది ఈ వర్షం వల్ల వాతావరణం కొంత చల్లబడి ప్రజలకు హాయి ఇచ్చింది. ఈ వర్షం వల్ల రెండు నుండి మూడు అంగుళాల వర్షం కురిసింది.

ఫ్రెంచి ఓడలో బాంబు పేలుడు

సింగపూర్, మే 21

సింగపూర్ హార్బరులో గత గురువారం నుంచి ఉన్న 8500 టన్నుల ఫ్రెంచి ఓడలో పెద్ద పేలుడు సంభవించింది.

ఓడ ప్రక్క నుంచి పోయే చిన్న బోటు నుంచి విసిరిన బాంబు మూలంగా ఈ పేలుడు సంభవించి వుంటుందని పోలీసులు భావిస్తున్నారు.

పాక్‌కు పోవలసిన ఉక్కు సామగ్రి

రేవు కార్మికులచే ఓడలకు ఎక్కించ నిరాకరణ

బొంబాయి, మే 21

కలకత్తా రేవు నుండి పాకిస్థాన్‌కు పంపవలసిన ఉక్కు సామగ్రిని రేవు కార్మికులు వోడలకు ఎక్కించడానికి నిరాకరించి ఈ తరుణంలో దేశ భక్తిని ప్రదర్శించారని మహారాష్ట్ర ప్రజా సోషలిస్టు పార్టీ చైర్మన్ పార్లమెంటు సభ్యులు శ్రీ నాథ్‌పాయి కలకత్తా రేవు కార్మికులని ప్రశంసించారు.

దేశ రక్షణ తీవ్ర ప్రమాదంలో వున్న ఈ సమయంలో రైల్వే పరిపాలకులు ఆ సామగ్రిని రైలు ద్వారా పంపించడానికి జరుగుతున్న ప్రయత్నాలకు సహకారం ఇవ్వకుండా వుండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రేవు కార్మికుల ఆదర్శాన్ని రైల్వే కార్మికులు కూడా పాటించవలసిందని శ్రీ పాయ్ అన్నారు.

ఖమ్మంలో కళాశాల భవనానికి శంకుస్థాపన

ఖమ్మం, మే 21

15 వ తేదీన ఖమ్మంలో నూతనముగా నిర్మించబడుతున్న నూతన కళాశాల భవనానికి ముఖ్యమంత్రి శంఖుస్థాపనం చేశారు. పి.డిబ్లు.డి. ఇంజనీయర్సు శ్రీ భాషామియా, శ్రీ సోమేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ కె.వై.ఎల్. నరసింహారావు, శ్రీ హీరాలాల్ మోరియా, శ్రీ కె. అనంతరెడ్డి, శ్రీ వెలంపల్లి రామచంద్రయ్యగారలు స్వాగతంచెప్పారు. జిల్లాపరిషదధ్యక్షులు శ్రీ కె. కొండలరావు ముఖ్యమంత్రికి అధికారులను పరిచయంచేశారు. అనంతరము శాస్త్రీయపద్ధతిలో కళాశాలలో భవనానికి శంఖుస్థాపన చేశారు. శ్రీ వెంగళరావు కృతజ్ఞతలతో సభ ముగిసింది.

విశ్వనాథ సప్తతి మహోత్సవం

కులపతి సమితి తలపెట్టిన ప్రచురణలు

వరంగల్, మే 21

ఈ సంవత్సరం-1965 సెప్టెంబరు నెలలో కవిసమ్రాట్, కళాప్రపూర్ణ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి సప్తతి మహోత్సవములు జరుగనున్నవి ఆ సందర్భమున కులపతి సమితి ఈ క్రింది ప్రచురణలను నిర్వహించదలచుచున్నది.

1. శ్రీ విశ్వనాథ సత్యనారాయణ అభినందన గ్రంథము. 2. శ్రీ విశ్వనాథ సమగ్ర సాహిత్య సూచిక 3. విశ్వనాథ సాహిత్యావలోకనము.

ఈ ప్రచురణలను నిర్వహించుటకు సాహిత్యాభిమానుల, సాహిత్య సంస్థల, ప్రతికాధిపతుల తో డ్రాటు మిక్కిలి అవసరము. తమ వద్దనున్న, తమకు తెలిసిన వివరములు విశ్వనాథ సాహిత్యమును గూర్చి, అనగా-

1, విశ్వనాథ వారి రచనలు-ఖండికలు, పీఠికలు, రేడియో రచనలు మొదలగు వానిని 2. విశ్వనాథ వారి సాహిత్యమునకు సంబంధించిన ప్రశంసా విమర్శా వ్యాసములు మొదలగు వానిని 3. విశ్వనాథ వారి లేఖలు, వాతపత్రులు, ఛాయా చిత్రములు మొదలగునవి.

వెండి నాణెముల నిక్షేపం లభ్యం

యల్లారెడ్డి, మే 21

జానకంపల్లి అను గ్రామములో ఈనెల 8వ తేదీన గురినిండా 93 వెండి నాణెములు దొరికినవి. పోలీసు పటేల్ ఈనాణెములను స్వాధీనపరచుకొని యల్లారెడ్డి తహసీల్‌కు పంపినాడు. ఈనాణెములు జాజిర్ పా అహ్మద్ పా, ఆలంగీర్ పాల నాటివని సన్ 1120, 118, 890 అని వీనిపై వ్రాయబడి ఉన్నదని తెలుస్తున్నది.

రక్షణ ఖర్చు పెరిగిన దృష్ట్యా ధరలు పెరిగే అవకాశాలు

శ్రీ కిర్లోస్కర్ హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 21

పాకిస్తాన్, చైనా తెరదింపుల దృష్ట్యా రక్షణ ఖర్చు పెరగడమువల్ల ధరలు పెరిగే అవకాశాలున్నదనీ, క్షేత్రాలనుంచీ, ఫ్యాక్టరీలనుంచీ సప్లయిలకు పెంపొందించే, వాటిరవాణాకు అవకాశము కల్పించే విధానాలను ప్రభుత్వము అనుసరిస్తే తప్ప లేకపోతే ధరలు పెరగక తప్పదనీ భారత వాణిజ్య పరిశ్రమల మండలి సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎల్. కిర్లోస్కర్ అన్నారు.

అహార జోన్లను రద్దు చేయాలనీ, ధరల కంట్రోళ్ళను తొలగించాలనీ, ఆయన అన్నారు. ధరల కంట్రోళ్ళే కొరతకు కారణమన్నారు. వరపతి సౌకర్యాన్ని అధికము చేయాలని ఆయన అన్నారు.

.....

కర్నూలు-కడప కాలువనుండి వాడుకునే నీటిపై సుంకం

ప్రభుత్వంచే చిత్తు నిబంధనావళి ప్రకటన

హైదరాబాద్, మే 21

కర్నూలు - కడప కాలువనుండి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఆలంపూరు తాలూకాకు చెందిన సుల్తాన్‌పూర్, జలాల్‌పాడ్, రాయలంపాడ్ గ్రామాలలోని పొడి భూమి సాగుదలకు వాడుకొనే నీటిపై నీటి సుంకము రెట్లను వివరిస్తూ చిత్తు నిబంధనలను ప్రభుత్వము ప్రకటించింది.

ఈచిత్తు నిబంధనలను 1965 జూన్ 20నుండి పరిశీలనలోకి తీసుకొంటారు.

వర్ధమానఫసలి 1372నుండి భూమి సాగుదల సుంకంతోపాటు కడప-కర్నూలు కాలువనుండి పైగ్రామాలకు వాడుకునే నీటిపై సుంకము వివరాలుకూడా అందజేశారు.

.....

ముఖ్యమంత్రికి ఖమ్మంలో స్వాగతం

ఖమ్మం, మే 21

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గారికి ఈమధ్య ఖమ్మం వచ్చినప్పుడు జిల్లాపరిషత్ భవనములో జిల్లాపరిషత్ మరియు పట్టణ మునిసిపాలిటీ పక్షాన ఘనమైన స్వాగతం చెప్పారు. పరిషత్ పక్షాన పరిషదధ్యక్షులు శ్రీ కె. కొండలరావు, మునిసిపాలిటీ పక్షాన శ్రీ రంగుబొట్ల యజ్ఞనారాయణ గారలు స్వాగత ప్రశ్నాలు సమర్పించారు.

జిల్లాపరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ తోటకూర వెంకటప్పయ్య కృతజ్ఞతలు తెలిపారు.

డొమినికన్ రిపబ్లిక్ పోరాటం తాత్కాలిక విరమణ

సాంటొడొమింగో, మే 21

డొమినికన్ రిపబ్లిక్‌లో ఇరు పక్షాల మధ్య జరుగుతున్న సమరాన్ని 24 గంటల సేపు నిలుపుదల చేయటానికి ఇరు పక్షాలూ అంగీకరించాయి.

డొమినికన్ రెడ్‌క్రాస్ అధ్యక్షులు ఈ విషయాన్ని మొన్న రాత్రి ప్రకటించారు.

సమితి వర్గాల అంగీకారం ప్రకారం ఈ నిలుపుదల నిన్న మధ్యాహ్నం నుంచి అమలులోకి వస్తుంది.

రెడ్‌క్రాస్ ఈ విరామ సమయంలో చనిపోయినవారిని, దెబ్బలు తగిలినవారిని తొలగించి, మందులకు హాస్పిటలుకు తీసుకొని వెళ్ళటానికి వీలవుతుంది.

ఇరు పక్షాల మధ్య జీవకారుణ్య దృష్ట్యా కాల్పుల విరమణకోసం సమితి అధికారులు ప్రయత్నించే సమయానికి నగర వీధులు స్త్రీలు, పురుషులు. పిల్లల శవాలతో కంపు కొడుతున్నాయి.

ఎంత మంది చనిపోయారో లెక్క తెలియ లేదుకాని శవాలు చాల రోజుల నుంచి కుళ్ళుతున్నాయని రెడ్‌క్రాస్ అధికారులు అన్నారు.

....—

నెహ్రూ వర్ధంతి ఉత్సవాలు

మైసూరులోవారంరోజులపాటు ఏర్పాటు

బెంగుళూర్, మే 21

వారందినాలపాటు జరిగే మొదటి నెహ్రూ వర్ధంతి ఉత్సవాలను మైసూరు గవర్నర్ శ్రీ వి. వి. గిరి నేడు ప్రారంభించారు. మైసూర్ ప్రదేశ్ కాంగ్రెసు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.

మనదేశ ఆర్థిక పునర్నిర్మాణానికి, సామ్యవాద సమాజ స్థాపనకు తిరిగి శపథము తీసుకోవాలని శ్రీ గిరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ విధంగానే మనం నెహ్రూ ఆత్మకు శాంతి చేకూర్చగలమని అన్నారు.

భూమి పంచినంత మాత్రాన చాలదు

ఇంకా అనేకచర్యలు తీసుకోవాలని సూచన

జెనీవా, మే 21

గ్రామీణప్రజలజీవన ప్రమాణాన్ని అభివృద్ధిపరచటానికి విస్తృతంగా వ్యవసాయ సంస్కరణలను అమలు పరచాలని అంతర్జాతీయకార్మికసంస్థ డైరెక్టరు-జనరల్ డేవిడ్ మోర్స్ అన్నారు.

కేవలం భూమిపంపకం చేసినంత మాత్రాన చాలదని దీనితోపాటుసాంకేతికశిక్షణ, అప్పులు, మార్కెటింగు, కొత్త పంటవిధానాలు, వేరే ఉద్యోగావకాశాల విషయంకూడా పరిశీలించాలని అన్నారు.

జూన్ 2వతేదీన అంతర్జాతీయ కార్మికసమావేశం ప్రారంభమై వ్యవసాయసంస్కరణలగురించి చర్చిస్తుంది.

అభివృద్ధిపొందుతున్న దేశాల్లో భూమి చాల చిన్నఖండాలుగా విభజింపబడిందని రైతులకు భుక్తికూడా సరిపోయేఅవకాశాలులేవని ఈ రిపోర్టులోవుంది.

ఆర్థిక, సామాజికాభ్యున్నతికి ఇలా ఖండఖండాలుగా విభజన ఏర్పడటం పెద్ద అడ్డంకిగా పరిణమించిందనితెలియచేసింది.

అనేక ఇండియన్ రాష్ట్రాల్లో సగం కన్నాఎక్కువ రైతుకుటుంబాలు 2నరఎకరాలకన్నా తక్కువ భూఖండాలున్నాయని. వారికనీసజీవనభృతికి అయిదెకరాలయినా వుండాలనివుంది. సహకారసంఘాలు ఇలాంటిపరిస్థితుల్లో చాలాఉపకరిస్తాయని చెప్పబడింది.

+ ....

ఎవరెస్టు విజేతలకు రాష్ట్రపతి-ప్రధానిచే అభినందనలు

న్యూఢిల్లీ, మే 21

ఎవరెస్టు విజేతలకు భారత రాష్ట్రపతి, ప్రధానమంత్రి ఇంకా ఇతర మంత్రివర్గ సభ్యులు నిన్న తమ అభినందనలను పంపించారు.

రాష్ట్రపతి తమ సందేశంలో ఇలా పేర్కొన్నారు "హిమాలయపర్వతాలలోని ఉన్నత ఎవరెస్టుశిఖరాగ్రాన్నిన్ని అధిరోహించిన భారతత్రివర్ణధ్వజానికి నా హర్షపూర్వమైన అభినందనలు. మొదటిసారిగా ఎవరెస్టు శిఖరాన్ని జయించినవాడు భారతీయుడే అయినా న్యూజిలాండ్ మిత్రుడితో ఆఘనతను పంచుకొన్నాడు. కాని ప్రస్తుత విజయము మాత్రం సంపూర్ణంగా భారతీయుల కృషితోనే లభించిందనే వార్త మరీ హర్షదాయకమైనది. ఎవరెస్టు వీరులందరికి నా మనఃపూర్వక అభినందనలు. వారి దేశం వారిపై గర్వపడుతూ వుంది."

——

బ్రిటన్‌లో ఆధునిక కార్ఖానా పద్ధతులు

భారతీయ ఇంజనీర్ల పరిశీలన

లండన్, మే 21

ఉక్కుపోతపరిశ్రమలో బ్రిటిష్ ఇంజనీర్లు ఆధునికపద్ధతులను ఏ నిధముగా అమలుజరుపుతున్నదీ 12 మంది భారతీయఇంజనీర్లు ఇటీవల చూచారు. వీరందరూ భోపాల్ భారీ విద్యుత్ పరికరాలసంస్థ ఉద్యోగులు జాయింట్ ఐరన్ కౌన్సిల్ షెఫీల్డులో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో యీ ఆధునిక విధానాలను వీరు తెలుసుకున్నారు.

మాన్‌ఛెస్టర్‌లోని అసోసియేటెడ్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ తాలూకు కర్మాగారంలో వీరు శిక్షణ పొందుతున్నారు. కార్ఖానాతోఅవసరంలేకుండా "ఇనుపఅచ్చులను" పోత పోసే పద్ధతులను పరిచయంచేసినారు. భారతీయ ఇంజనీర్లకు మోటారుకార్లకూ, టైపు రైటర్లకూ, రసాయనికయంత్రాలవంటి వాటికి పనికివచ్చే 350 అచ్చులను భారతీయఇంజనీర్లు చూచినారు. ఎలెక్ట్రిక్ మోటార్లకు పనికివచ్చే పోత ఇనుపఅచ్చులపట్ల భారతీయఅభ్యర్థులు ప్రత్యేకఆసక్తి వ్యక్తం చేసినారు.

హెవీ ఎలెక్ట్రికల్స్ (ఓవర్‌సీస్) క్లబ్ కార్యదర్శి శ్రీ ఆర్. వరదరాజన్ ఏర్పాటుచేసిన పర్యటనలో ఇదొకటి.

.....

కుత్సితత్వంతో కూడుకున్న పాక్ ప్రచారం

అకాలీదళ నాయకుని ఖండన

అమృతసర్, మే 21

లుధియానాస్థానంలో సిక్కులు ప్రభుత్వమునకు వ్యతిరేకంగా తిరుగుబాటుచేయగా వారిపై బాంబులు వేయబడినవని పాకిస్తాన్ పత్రికలలోను రేడియోలలోను చేయబడిన అసత్య ప్రచారాన్ని అకాలీదళ్ తారాసింగ్ గ్రూపు నాయకుడు జ్ఞానిభూపేందర్ సింగ్ ఖండించారు.

ఇట్టివార్తల ప్రచారం చేయడం పాకిస్థాన్ యొక్క కుత్సితత్వాన్నే చాటుతున్నదని పంజాబీలలో చీలికలేవాలనే పాకిస్థాన్ ప్రయత్నంలో ఇదొకభాగమని వీరన్నారు. దేశరక్షణలో సిక్కులుఎప్పుడూ అగ్రగామిగా ఉండగలరని ఎట్టి త్యాగాలనైనా చేయడానికివెనుతీయరని తెలిపారువీరు

నేడే చూడండి



తా॥ ఎన్. టి. రామారావు, జమున, ఎల్. విజయలక్ష్మి రేలంగి,గిరిజ

రాహత్ మహల్ (ముషీరాబాద్)

జి [illegible] (హైదరాబాద్)

3 ఆటలు: 2-30, 6-00, 9-30

నేడు రేపు

ఉదయం 10-30 ఆట:

"సర్వాధికారి" (తెలుగు) కొత్తప్రింటు

తా॥ ఎమ్. జి. రామచంద్రన్, అంజలీదేవి, నాగయ్య,నంబియార్.

రాహత్ మహల్ ముషీరాబాద్

10వ సంయుక్త వారం

నేడే చూడండి



అశోక్ - హైదరాబాద్

మినర్వా - సికింద్రాబాద్

ఆటలు: 2-15, 6-00, 9-30.

—విజయ రిలీజ్.

నేడే చూడండి!

ప్రభాత్ - హైదరాబాద్

రోజు 2 45, 6-00, 9-30

అంజలి - సికింద్రాబాద్

రోజు 2-15, 6-00, 9-30

8వ సంయుక్త వారం

కిషోర్ సావన్:

పూనమ్-కి-రాత్ (వయోజనులకు మాత్రమే)

తా: మనోజ్‌కుమార్, కుముద్ ఘుగాని, సందిని, శివ్‌కుమార్, రమీంద్రబెనర్జి, రాజేంద్రనాథ్, ప్రవీణ్ చౌదరి, కిషోర్ సాహు.

నిర్మాణం, దర్శకత్వం: కిషోర్ సాహు

సంగీతం: సలీల్ చౌదరి

నౌరంగ్ మనోహర్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

—విజయ రిలీజ్.

19 వ వారం

జోహార్ ఫిల్మ్స్ వారి:

జోహార్, మహమూద్ నటించిన

గోవా

తా: మహమూద్, ఐ.యస్.జోహార్, నిమి, సోనియా సహని.

దర్శకత్వం: ఐ. యస్. జోహార్

రాయల్ - హైదరాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

నేడే చూడండి!



ఆటలు: 2-30, 6-00, 9-30

నేటిరాత్రి నేటిరాత్రి

బి. ఎ. ఎస్. ప్రొడక్షన్స్ మహోజ్వల పౌరాణిక చిత్రం

చెంచులక్ష్మి

తా॥ ఎ. నాగేశ్వరావు, అంజలీదేవి, ఎస్. వి. రంగారావు, రేలంగి

నిర్మాణం, దర్శకత్వం: బి. ఎ. సుబ్బారావు

సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

ప్యారడైజ్ - సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

ప్రత్యేకాకర్షణ: న్యూస్ రీల్ చూపించబడుచున్నది.

—నవయుగ

ఇండియన్ ఏర్‌లైన్స్ కార్పొరేషన్, బేగంపేట

స్క్రాప్ వస్తువుల అమ్మకం

అల్యూమినం, ఐరన్, స్టీల్ స్క్రాప్, బ్యారల్స్ డ్రమ్స్, టిన్స్, ఆఫీసు పాతకాగిత్తాలు, స్టీల్ కేబుల్ మరియు బ్యాటరీస్ మొదలగు వాటి అమ్మకమునకు 4-6-1965 సా॥ 3-0 గం॥ లోపు అందునట్లు సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. టెండర్‌ఫారములు వాపసు చెల్లించనట్టి పైకం రు. 2/- చెల్లించి మా అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్, ఇండియన్ ఏర్‌లైన్స్ కార్పొరేషన్ బేగంపేట నుండి వారంరోజులు ఉ॥ 10-00 నుండి సా॥ 3-00 గం॥ మరియు శనివారములలో ఉ॥ 10-00 నుండి 11-00 గం॥ వరకు పొందవచ్చును.

ఇతర వివరములకొరకు స్టోర్స్ & సప్లయిస్ ఆఫీసర్ ఇండియన్ ఏర్‌లైన్స్ కార్పొరేషన్, బేగంపేట, కార్యాలయములో పైన పేర్కొనబడిన రోజులు వేళలలో సంప్రదించవలెను.

మన మార్గం స్పష్టమైనది...

"భారత దేశం ప్రగతిపథంలో పురోగమిస్తుంది. పూర్వపురోజులు వెళ్ళిపోయినాయి... ఈ నాడు ప్రజలపైననే మన భవిష్యత్తు ఆధారపడివుంది. మన సౌభాగ్యానికి అనువుగా చరిత్రను మనం సృష్టించుకొంటాము. మనకు అత్యంత ప్రియతమమైన మన భారత దేశాన్ని ప్రపంచశాంతిలో నిశ్చలమైన దానినిగా, శాంతి, ప్రగతి అనే కళలలో అగ్రగామిగా రూపొందించే మహత్తర కార్యములో మన సుందరమూ కలిసి పాల్గొందాము. ఈ మహత్తర కార్యములో ప్రతి ఒక్కడూ పాల్గొనాలి."

—జవహర్‌లాల్ నెహ్రూ

"మన మార్గం తిన్నదైనదీ, విస్పష్టమైనదీను—ప్రజలందరికీ స్వాతంత్ర్యము, శ్రేయస్సుతోపాటు మన దేశములో సమాజవాద ప్రజాతంత్ర నిర్మాణము, ప్రపంచ దేశాలన్నిటితోనూ స్నేహము, ప్రపంచ శాంతి స్థాపన—ఇవీ మన లక్ష్యాలు."

—లాల్ బహాదుర్ శాస్త్రి
ప్రధాన మంత్రి

ప్రజల ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచడానికి ప్రణాళికారచన, అలసవిధానము మన ప్రజల ప్రగతికి, శ్రేయస్సుకు, శాంతికి సుస్థిరమైన పునాదులు వేశాయి.

సిరిసంపదలతో తులతూగే, పటిష్ఠమైన నవభారత నిర్మాణానికి మనమంతా కలిసి పని చేద్దాం. క్రమశిక్షణ, జవాబుదారీతనముతో పని చేయడం—ఇవే ఈ నాడు మనం ఎదుర్కొంటూన్న సవాలుకు సరియైన సమాధానాలు.

జై హింద్

కలిసి పని చేయండి, కలిసి పురోగమించండి

DA 64247

నిజామాబాద్ లైన్స్ క్లబ్ కార్యక్రమముల సహాయార్థము

సినీతార శ్రీమతి రాజసులోచన వారి బృందముచే

శ్రీ వేంకటేశ్వర మాహాత్మ్యము

(పద్మావతి శ్రీనివాస కల్యాణము)

అను గొప్ప నాట్య ప్రదర్శనము

రేపు రాత్రి 9-30 గం॥ లకు

నిజామాబాద్ శిర్నపల్లి ఘడిలో జరుగును

నటీమణులు:

శ్రీమతులు:- రాజసులోచన, తంగమ్మ, సరోజ, రంగనాయకి, మోహన, మాల, సుగుణ, రూప, బేబి సుచరిత

మరియు ఇతర ఆర్టిస్టులు, ఆర్కెస్ట్రాలతో సహా 80 మందిచే నటింపబడును

రేట్లు:- రూ. 50/- రూ. 25/- రూ. 15/- రూ. 10/- రూ 5/-

అడ్వాన్సు బుకింగు - రూ. 50/- రూ. 25/- రూ. 15/- మాత్రము

అడ్వాన్సు బుకింగు టికెట్లు దొరుకు ప్రదేశములు:

కృష్ణా ఎలక్ట్రికల్ స్టోర్సు, ఉడిపి హోటల్, మైసూర్ కేఫ్, హెచ్. గంగారాం క్లాత్ మర్చంట్, బెజగం వీరన్న, వామన్ దాసు, గాంధీ గంజ్.

కిక్కిరిసిన ప్రేక్షకులు! అత్యద్భుత పొగడ్తలు!!

అనన్య సామాన్యమైన గాథా చిత్రం.

వాసు మీనన్స్:

ఖాన్ దాన్ (ఈస్టుమన్ కలర్)

తా: సునీల్ దత్, నూతన్, లలితాపవార్, ముంతాజ్, మన్ మోహన్ కృష్ణ ఓంప్రకాష్, ప్రాణ్, సుదీప్ కుమార్.

దర్శకత్వం: ఎ. భీమ్‌సింగ్ | సంగీతం: రవి | పాటలు, మాటలు: రాజేంద్రకృష్ణ

జమ్‌ఖిండ్ ఏర్ కండిషన్డు, హైదరాబాద్ | నటరాజ్ సికింద్రాబాద్

నేడు, రేపు 4 ఆటలు: 12-00, 3-00, 6-15, 9-15

అడ్వాన్సు బుకింగ్

జమ్‌ఖిండ్ (హైదరాబాద్) ఉ॥11-30 నుండి 1-00 గం. మరియు ఆటల సమయములలో.

నటరాజ్ (సికింద్రాబాద్) ఆటల సమయములలో.

సాదియా బొరంగాబాద్ | విజయ లాతూర్ | శారద నాందేడ్

రమేష్ నిజామాబాద్ | ఫెరోజ్ మహాల్ పర్భని

లక్ష్మి గుల్బర్గా | గుల్జార్ బీదర్

దురాక్రమణకు కాలూచీ

న్యూఢిల్లీ, మే 21

చైనాతో చేతులు కలపడం ఆ విధముగా ఉభయత్రా ప్రయోజనము సాధించుకునేందుకు దురాక్రమణకు దిగడం - అనేక దేశాలలో పత్రికలకు పాకిస్తాన్ సైనిక చర్యలలో ఇదే స్పష్టముగా కనపడ్డది.

"ఇతరజాతి దాడులూ, దురాక్రమణలూ జరపడానికి బహుశా చైనాయే అటువంటి చర్యలకు ఒడిగట్టడానికి కచ్ వ్యవహారం సాక్షి కావచ్చు అని భారతీయులు భావించడంలో తప్పేమీ లేదు" అని ఫ్రాన్స్‌లో ఒక పత్రిక వ్రాసింది. "పాకిస్తాన్‌కు చైనాతో కొత్తగా స్నేహం కలిసింది. యుద్ధోన్మాదంలోవున్న చైనీయులు భారత దేశాన్ని యిబ్బంది పెట్టడంలో అవకాశం ఏదీ జారవిడవకు..... చైనా పాకిస్తాన్ దేశాలు కాశ్మీర్‌పై ఉమ్మడిగా దండయాత్ర జరపటానికి ముందు భారత సైన్యాలు విశాలంతగా యెక్కువ ప్రాంతాలలో కేంద్రీకరించబడేట్లు చేయటానికి యివి ప్రయత్నించాయి" అని కెనడాలో "లైమ్స్ జర్నల్" అన్న పత్రిక వ్రాసింది.

"న్యూ స్టేట్స్‌మన్" అన్న పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ కింగ్‌స్లే మార్టిన్ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి చేసిన ప్రకటనను గురించి ప్రస్తావించాడు. చైనా పాకిస్తాన్ దేశాలు లాలూచీ పడినాయనీ అందుచేతనే పాకిస్తానీయులు తమ బలానికి విర్రవీగి కచ్ రాన్ ప్రాంతంలో దురాక్రమణ కొనసాగించారనుకోవచ్చునీ శ్రీ శాస్త్రి ఆ ప్రకటనలో అన్నారు. "ఇది నిజమైతే కావచ్చు" అన్న భావాన్ని కింగ్‌స్లే మార్టిన్ ఆ వ్యాసంలో వెలిబుచ్చాడు. చైనా మద్దతుతో పాకిస్తాన్ భారత దేశంలోగల తన సరిహద్దుల విషయంలో వెనకటికన్న ముందిగా ప్రవర్తించవచ్చని గూడా ఆయన అన్నాడు.

.....

ఈన్‌స్టిన్-గాంధీ అముద్రిత లేఖలు

లండన్, మే 21

ఇంతవరకు అముద్రితముగా వున్న ప్రొఫెసరు ఈనుస్టిను-గాంధి లేఖల ఫోటోలను ఇక్కడ ఒక భారత వారపత్రిక ప్రచురించింది.

1931లో మహాత్మాగాంధి రెండవ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు లండను వెళ్ళినపుడు ఈ క్రింది లేఖను ఈన్‌స్టిన్ వ్రాశారు.

హింసకు పాల్పడకుండా మన ఆశయాన్ని సాధించవచ్చునని మీ చేతులవల్ల చూపించారు. అహింసా పద్ధతుల ద్వారానే హింసా వాదులను మార్చవచ్చునని చెప్పారు. హింసాయుతమైనపోరాటాల్ని అంతము చేయటానికి, అంతర్జాతీయ సహకారంతో ప్రపంచ శాంతిని గ్యారంటీ చేయటానికి మీ ఉదాహరణ మానవాళిని ఉత్తేజితులను చేస్తుంది. మిమ్ములను ముఖాముఖి కలుసుకోగలనని ఆశిస్తున్నా.

దానికి మహాత్మాగాంధీ ఇలా జవాబిచ్చారు.

శ్రీ సుందరం ద్వారా పంపించిన ఉదాత్తమైన లేఖను చదివి చాల ఆనందించినాను, మీదృష్టిలో నేను చేసే పని మంచిదని అన్నందుకు నాకెంతో సంతృప్తిగావుంది. మన మిద్దరమూ తప్పక ముఖాముఖి భారతదేశంలో నాఆశ్రయములో కలుసుకోవాలనిఆశిస్తున్నా.

5 వ తరగతినుండి ఇంగ్లీషు బోధన

అహ్మదాబాద్ కార్పొరేషన్‌చే సిఫార్సు

అహ్మదాబాద్, మే 21

పురపాలక సంఘాల అధ్వర్యాననడుస్తున్న పాఠశాలలన్నింటిలో ఐదవతరగతి నుండి ఇంగ్లీషుబోధనను ప్రవేశపెట్టాలని నిన్న అహ్మదాబాదు పురపాలక సంఘంవారి సమావేశములో ఆమోదించిన తీర్మానం పురపాలక సంఘమునూలు బోర్డుకుసిఫార్సుచేసింది.

ఈ తీర్మానాన్ని సంఘం స్టాండింగ్ కమిటీ చైర్మన్ శ్రీ మనూభాయి పాలఖీవాల ప్రవేశపెట్టారు.

ప్రస్తుతం ఈ పాఠశాలల్లో ఇంగ్లీషు ఎనిమిదవతరగతినుండి బోధించబడుతున్నది.

నగరంలో రోడ్ల దుస్థితి త్వరలో బాగుపడే సూచన

మున్సిపల్ కార్పొరేషన్ సభ్యురాలు శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి వివరణ

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 21

జంట నగరాలలో వివిధ వాహనాలను ఉపయోగించి తిరిగే వారు రోడ్ల దుస్థితివల్ల యెదుర్కొంటున్న ఇబ్బందులు త్వరలో తొలిగిపోగలవని మున్సిపల్ కార్పొరేషన్ సభ్యురాలు శ్రీమతి సరోజినీ పుల్లారెడి తెలియజేశారు.

పైపులు వేసేందుకు, మరియుఇతర కారణాలవల్ల వివిధప్రదేశాలలో శిథిలమైన రోడ్లు సక్రమంగా తిరిగి మరమ్మతు చేయకపోవడంవల్ల జంటనగరాలలో రోడ్ల పరిస్థితి దుర్భరంగా ఉండి, వాహనాలు సురక్షితంగా గమ్యము చేరే అవకాశాలు లేకుండాపోయాయి రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షులు శ్రీ వి. బి. రాజు కూడా యిటీవల ఒక విందులో ప్రసంగిస్తూ నగరములో గతుకుల రోడ్ల వల్ల ఆర్. టి. సి. బస్సులు అధికంగా దెబ్బతిన్నవనే అభిప్రాయాన్ని ప్రకటించి యుండిరి.

సిమెంటు, యంత్ర సామగ్రి కొరత వల్ల కార్పొరేషన్ రోడ్ల మరమ్మతులను ఇంతవరకూ సమర్థవంతంగా నిర్వహించలేక పోయినదనీ, ఇటీవల ఈ కొరత తీరినదనీ అందువలన సుదూర భవిష్యతులోనే రోడ్లను బాగుచేసేవిషయం తగు శ్రద్ధ వహించగలమని కార్పొరేషన్ అధికారులు తమకు స్పష్టము చేశారని శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి తెలియజేశారు.

రోడ్ల ప్రక్కన మురికి కాలువలపై అక్కడక్కడ మూతలు లేనందున లోగడ వర్షఋతువులో కొందరు జారి పడి మరణించిన విషయం ప్రస్తావించి, భవిష్యత్తులో అలాంటి దురదృష్టకర సంఘటనలను నివారించేందుకు ఈసంవత్సరము వర్షఋతువు రాకమునుపే మున్సిపల్ కార్పొరేషన్ సమర్థవంతమైన చర్యలు గైకొననున్నదని ఆమె తెలియజేశారు.

మురికి కాలువలను కప్పి వుంచే మూతలు అన్ని చోట్ల సక్రమముగా ఉండేట్టు చూచి వాటికి తాళాలు కూడా వేయాలని మున్సిపల్ కార్పొరేషన్ నిశ్చయించిందని ఆమె వివరించారు.

నగరాన్ని సుందరవంతం చేసేందుకు కార్పొరేషన్ గైకొంటున్న వివిధ చర్యలను ఆమె వివరించారు.

మధ్య ప్రదేశ్ అసెంబ్లీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం

భోపాల్, మే 21

మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఉపఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీహరికృష్ణసింగ్ ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ మంగీలాల్‌పై దాదాపు 2వేల ఓట్ల తేడాతో గెలుపొందారు.

26.5 శాతము ఓట్లు పోలైనవి.

జనరల్ ఎన్నికల తరువాత మధ్యప్రదేశ్‌లో జరిగిన 12 ఉప ఎన్నికలలోను కాంగ్రెసు 6 స్థానాలు గెలుచుకున్నది. ఒక స్థానము కోల్పోయి. 3 స్థానాలలో కాంగ్రెసు స్థానాలు కాంగ్రెసుకే దక్కాయి. ప్రధాన ప్రతిపక్షమైన జనసంఘము తన రెండు స్థానాలను నిలుపుకోగలిగింది.

సింగరేణి గనులలో బొగ్గు ఉత్పత్తి

న్యూఢిల్లీ, మే 21

బొగ్గు గనుల అభివృద్ధి విషయాలు చూసే జాతీయ సంస్థ ఆధీనంలోవున్న బొగ్గు గనులలో ఉత్పత్తి ఇటీవలి నెలలలో పెరిగింది.

1965 మార్చి నెలలో 8.12 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది. అంతకుముందు నెలలో 7.05 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది. అంటే ఉత్పత్తి ఒక లక్ష మెట్రిక్ టన్నులు పెరిగింది.

1964-65లో 89 లక్షల 40 వేల మెట్రిక్ టన్నులబొగ్గు ఉత్పత్తిచేయాలని యీ సంస్థ లక్ష్యం. అయితే 82 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులబొగ్గు మాత్రమే ఉత్పత్తి అయింది

1965 మార్చి నెలలో సింగరేణి బొగ్గు గనులలో ఉత్పత్తి సుమారు 57 వేల మెట్రిక్ టన్నులు హెచ్చింది. ఆ గనులు 1965 ఫిబ్రవరిలో 8,50,963 మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయగా మార్చి నెలలో ఆ ఉత్పత్తి 8,563 మెట్రిక్‌టన్నులకు పెరిగింది.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

టెండర్ నోటీసు నెం. 18

పి. డబ్ల్యు. డి., హైవేస్, రైల్వేలు, మున్సిపాలిటీలలోని రిజిష్టర్డు కంట్రాక్టర్ల నుండి దిగువ నుదాహరించిన పని అంశములలో ప్రతిదానికి విడి కవర్లలో సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎ. పి. ఎస్-ఆర్. టి. సి. ముషీరాబాద్ హైదరాబాద్‌చే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు పై వారిచే వారి కార్యాలయంలో 17-6-1965 సా॥ 3-0 గం. వరకు తీసుకోబడి, అట్టి వాటిని ఇదేరోజు సా॥ 3-30కు తెరువబడును.

వరుస సంఖ్య	పని పేరు	ధరావతు పైకం డిపాజిట్
1	2	3
1.	విజయవాడలో శిక్షణ పాఠశాల మరియు హాస్టల్ నిర్మాణం పనియొక్క సాధారణాంశములు.	రు. 2,420/-
2.	తిరుపతి బస్ స్టేషన్ యార్డుకు పురుషులకు పాయిఖానాలు సోలింగ్, మెటలింగ్ మొదలగునవి మరియు (రెండంతస్తుల) బస్ స్టేషన్ బిల్డింగ్ నిర్మాణం.	3,050/-
3.	కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్‌లో బస్ స్టేషన్ నిర్మాణం,	2,600/-

పైన పేర్కొన్న అన్ని పనులకు కంట్రాక్టు స్వరూపం K-2 పై అంశము లన్నిటికి టెండర్ షెడ్యూల్స్ 10-6-65 నుండి సప్లయి చేయబడును. ప్రతి టెండర్ షెడ్యూల్ ఖరీదు రు. 5-10 పైసలు.

పని అప్పగించేలోపు, సాలవెన్సీ అనుభవం, ఇన్‌కంటాక్స్ క్లియరన్స్ సర్టిఫికెట్లు పంపుచూ రిజిష్టర్ చేయించుకొనుటనుబట్టి రిజిష్టర్ కాని కంట్రాక్టర్లుకూడా టెండర్ చేయవచ్చును. టెండర్ షెడ్యూల్స్ ప్రతిదానికి రు 5-10 పైచెల్లించి, 1,3 అంశములను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ. పి. ఎస్-ఆర్. టి. సి. నుండి 2వ అంశమును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ పి ఎస్-ఆర్. టి. సి, గుంటూరును డి మరియు అన్ని అంశములను సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎ. పి. ఎస్-ఆర్. టి. సి. ముషీరాబాద్, హైదరాబాద్ నుండి పనిరోజున పొందవచ్చును.

డాయింగులు, 1, 3, అంశములకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎ పి ఎస్-ఆర్. టి. సి విజయవాడలోని కార్యాలయములోను 2వ అంశమునకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ పి ఎస్-ఆర్. టి సి. గుంటూరులోని కార్యాలయములోను అన్ని అంశములకు సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎ పి ఎస్-ఆర్. టి. సి. ముషీరాబాద్‌లోని కార్యాలయములో పనిరోజులలో ఆఫీసు వేళలలో తనిఖీ కొరకు లభించును. ధరావతుపైకం చెల్లించకుండా వచ్చే టెండర్లు నిరాకరించబడును. ధరావతుపైకం నగదు లేక చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, ఎ పి ఎస్-ఆర్ టి సి, ముషీరాబాద్, హైదరాబాదు అడ్రసుకు బ్యాంక్ డ్రాఫ్టుద్వారా కాని చెల్లించవలెను. చెక్కులు అంగీకరించబడవు.

(సం.) (ఎస్. గోపాలన్)

సూపరింటెండింగ్ ఇంజనీర్.

మున్నూరుకాపు (కాపు) విద్యార్థి వసతి గృహము

కాచిగూడ స్టేషన్‌రోడ్ (ప్రభాత్ టాకీస్ ప్రక్కకు)

హైదరాబాద్

కుల బాంధవులకు తెలియజేయుట యేమనగా ఉపహార విందు తి. 28-5-1965 ఆదివారము ఉదయము 9-00 గంటలకు స్టేషన్‌రోడ్ కాచిగూడ (బాలికల ఉన్నత పాఠశాల) అనగా మున్నూరు కాపు (కాపు) వసతి గృహము ఖరీదు చేసినది దర్శించుటకును మరియు ఉపహార విందులో పాల్గొనుటకును తాము మరియు మన కులబాంధవులను వెంబడి తీసుకొని దయచేయగలందులకు ప్రార్థించుచున్నాము.

ఇట్లు,

(వ. వ) మున్నూరుకాపు (కాపు) సోదరులు

జంటనగరములలో 27-5-65 గురువారం

ఉ॥ 11-0 గం. గొప్ప విడుదల

అన్నపూర్ణ, ఆరాధన, ఆత్మబలం నిర్మాతలు సమర్పించుచున్న మరొక మహోజ్వల సాంఘిక చిత్రం.

బసంత్ - హైదరాబాద్ | అలంకార్ - సికింద్రాబాద్

ప్రతిరోజు 4 ఆటలు ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30.

మరియు లక్ష్మి వరంగల్ | మోహన్ నిజామాబాద్ | శ్రీనివాస్ మహల్ ఖమ్మంమెట్

—వాణి రిలీజ్.

ప్రతి రోజూ రెండు టన్నుల చేపలు అదనముగా దక్షిణాది నుండి కలకత్తాకు ఎగుమతి

కలకత్తా, మే 21

కేంద్ర మత్స్య వ్యాపార సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ప్రస్తుతం జరుపుతున్న మంతనాలు సంపూర్తి చెంది ఒప్పందం కుదరగానే కలకత్తాకు దక్షిణాది నుండి అదనముగా సుమారు రెండు టన్నుల చేపలు ప్రతిదినం దిగుమతి ప్రారంభం అవుతుంది.

ఇటీవల కేంద్ర ప్రభుత్వ ఆహార మంత్రిత్వశాఖచే ఢిల్లీలో స్థాపించబడిన మత్స్య వ్యాపార సంస్థ పశ్చిమ బెంగాలుకు చేపల సరఫరా నిమిత్తంవివిధ రాష్ట్ర ప్రభుత్వాలతో మంతనాలు జరుపుతూంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముతో యీసంస్థ కుదుర్చుకొనబోయే ఒప్పందంప్రకారం ప్రస్తుతంకలకత్తాకు వస్తున్నదిగుమతులుకాకుండా పశ్చిమ బెంగాల్‌కు 700 టన్నులచేపల దిగుమతికి అవకాశం యేర్పడుతుంది.

తూర్పు పాకిస్తాన్ నుండి వచ్చే చేపల సరఫరా క్రమంగా సన్నగిల్లి ఆఖరుకు యేమీలేకుండా పోతున్న యీ సమయంలో పశ్చిమ బెంగాల్ క్రమేపీ ఒరిస్సా, దక్షిణాదులలోని చెరువులు, నదులు, సరస్సుల నుండి పట్టిన మంచి నీటి చేపల మీద ముఖ్యంగాఆధారపడుతూంది. ఈ ప్రదేశాల నుండి వచ్చే హిల్సా, కోయ్, సింఘి, మాగూర్, వెట్కి, రోహ, కత్ల, మృగెల్, మహాపోల్ మరియు చితోల్ రకాలు మిగిలిన రకాలకంటే కొద్దిగాఖరీదుహెచ్చు యినప్పటికి యిక్కడ అమితమైనఆదరణ పొందుతున్నాయి.

ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మధ్యప్రదేశ్, బీహార్, బొంబాయిల నుండి చేపల బంగీలు హౌరారైల్వేస్టేషన్‌కు ఆగ్నేయ రైల్వే ట్రెయిన్ల మీద వస్తాయి. తాడేపల్లిగూడెం, ఏలూరు, రాజమండ్రి, గుడివాడ నుండి విజయవాడ, భీమవరం, కాకినాడ, అనకాపల్లి వాల్తేరు మరియు ఆంధ్రప్రదేశులోని యితర రైల్వే స్టేషనుల నుండి ప్రతి ఉదయం ఆగ్నేయ రైల్వేకు చెందిన ఒక్క మద్రాసు-హౌరా ఎక్స్‌ప్రెస్ ట్రెయినులో సుమారు 1000 కిలోటాళ్ళ బరువుగల 116 బంగీల చేపలు హౌరా స్టేషనుకు వస్తాయి. ఈ స్టేషనుల నుండి యితర రకాలతోసహా మాగూర్ మొదలైన ప్రతిపున్న రకాలు మూత మూసివున్న డబ్బాలలో హౌరాకు వస్తాయి.

ఒరిస్సా, మధ్యప్రదేశు, రాంచీ యితర దక్షిణభారత ప్రాంతాలనుండి కూడా హౌరాకు చేపలు ఆగ్నేయ రైల్వే ట్రెయినుల మీద వస్తాయి.

.....

బొంబాయిలో నెహ్రూ ప్రథమ వర్ధంతివారం

బొంబాయి, మే 21

కీ. శే. జవహర్‌లాల్ నెహ్రూ ప్రథమ వర్ధంతి వారాన్ని బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ నేటి ఉదయము ఇక్కడ ప్రార్థనలు భజనలతో ప్రారంభించినది.

బి. పి. సి. సి. అధ్యక్షులు బి. భీమ్జి ఈ సందర్భంగా మాట్లాడుతూ నెహ్రూ తాము ప్రతిపాదించినసిద్ధాంతాలద్వారా ప్రపంచ చరిత్రలో శాశ్వత స్థానాన్ని ఆక్రమించారని తీర విధానం బలహీనులకే కాక బలవంతులకుఅవశ్యకమనిన్యాయంకొరకు సత్యంకొరకు పోరాడాలని అనేవారని అన్నారు. భారత సరిహద్దులలో పాకిస్తాన్ చైనాలు జరిపే దురాక్రమణను శాంతియులు ఎదుర్కొనివారిని తరిమివేయాలని భీజిమి కోరారు

నెహ్రూమార్గాలకు బలం చేకూరింది

ప్రధానిశాస్త్రి రష్యాయాత్రపై ప్రావ్దా వ్యాఖ్య

మాస్కో, మే 21

కీ. శే. ప్రధాని నెహ్రూ సూచించే మార్గాన్ని అనుసరిస్తూన్నవారికి ప్రధానిశాస్త్రి రష్యా సందర్శనపట్ల బలంచేకూరిందని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావదా వ్రాసింది. ఆ పత్రిక ఇంకా ఇలా అన్నది.

ఇండియాలోని అభ్యుదయ నిరోధకశక్తులు, అమెరికన్ సామ్రాజ్యవాదులు కలిసి ఇటీవల భారతప్రభుత్వంపై వత్తిడి అధికం చేశారు. స్వదేశీవిదేశీగుత్త పెట్టుబడిదార్లకు ఇండియాప్రభుత్వం లొంగిపోవాలనీ, సహజీవనసూత్రాన్ని విరమించాలనీ, సామ్రాజ్యవాద వ్యతిరేకధోరణికి స్వస్తి చెప్పాలని యీ వత్తిడి ఉద్దేశం.

కోశాధికారి శ్రీ సి. డబ్ల్యు. వెంకటామయ్య; సభ్యులు శ్రీయుతులు వై. దేవదానం (కడప) ఎస్. బెంజిమన్ (కర్నూలు) ఐ. దేవదానం (కర్నూలు) వి. జాన్ (రేణిగుంట) పి. రాజు (డోన్) సి. యేసురత్నం (కర్నూలు) యల్. వి. ఐజయ్య (గుత్తి) ఒ జర్నియ; జి. ఎఫ్. బర్నూరు కలరు.

(మా. వి)

క్రైస్తవ ప్రాంతీయసంఘం

కర్నూలు, మే 21

ఆంధ్రక్రైస్తవప్రాంతీయకార్యవర్గ సభ్యులుగా కింది వారిని ఎన్నుకోవడమైనది

అధ్యక్షుడు శ్రీ సి. ఎస్. సుందరం. ప్రధానకార్యదర్శి శ్రీ కె. ఎస్. ప్రకాశరావు సహాయకార్యదర్శులు శ్రీయి. ప్రకాశం; శ్రీ కె. డి. బెంజిమన్.

నేడే చూడండి | నేడే చూడండి

హైదరాబాద్ మూవీస్

కీలుబొమ్మలు

నిర్మాత: పి. సుంకారావు | దర్శకత్వం: సి. యస్ రావు

సాగర్ - హైదరాబాద్

ఆటలు: 2-45, 6-15, 9-30

—వాణి రిలీజ్.

28-5-65 (శుక్రవారం) మ॥ 12-00 గం॥

జంట నగరములలో గొప్ప విడుదల

నలందా వారి:

తీన్ దేవియాఁ

(వయోవృద్ధులకు మాత్రమే)

తా॥ దేవానంద్ - నందా - కల్పనా - సిమ్మి - ఐ. ఎస్. జోహార్

సంగీతం: ఎస్. డి. బర్మన్ | నిర్మాత దర్శకులు: అమర్ జీత్

లిబర్టీ - ప్రకాశ్ - అజంతా

హైదరాబాద్ | హైదరాబాద్ | సికింద్రాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: 12-00, 3-15, 6-15, 9-30

అడ్వాన్సు బుకింగ్ సోమవారం (24-5-65) నుండి ప్రారంభం ఉదయం 10-00 గం॥ సా॥ 1-00 గం॥ వరకు మరియు ఆటల సమయములయందు కలదు.

—మూవీస్ రిలీజ్

Edited Printed and published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at Golkonda Printing Press Hyderabad (A